సూర్య
దినపత్రిక
www.suryaa.com
రంగారెడ్డి - వికారాబాద్ మేడ్చల్
గురువారం 31 అక్టోబర్ 2024
పేజీలు : 10

# నిద్రపోతున్న నిఘా నేత్రాలు

- ప్రధాన కూడళ్ల వద్ద పని చేయని నిఘా నేత్రాలు
- నిర్వహణలో వైఫల్యం చెందుతున్న అధికారులు
- ప్రమాదాల నివారణ, నేరాల నియంత్రణ, విచారణలలో కీలకంగా వ్యవహరించే సీసీ కెమెరాలు
- ఇప్పటికైనా పునరుద్ధరించాలని కోరుతున్న ప్రజలు



పని చేయని సీసీ కెమెరాలు

గండిపేట్, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 30) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో నిఘా నేత్రాలు నిద్రపోతున్నాయి. నిర్వాహణ లోపంతో సీసీ కెమెరాలు ఉన్ననప్పటికీ నిర్వీర్యమవుతున్నాయి. దీంతో సీసీ కెమెరాలు నిరుపయోగంగా మారుతున్నాయి. నేరాల నియంత్రణ, పరిష్కారాల్లో ఎంతో ఉపయోగంగా ఉండే సీసీ కెమెరాలు ఇలా నిరుపయోగంగా మారడం పట్ల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మిగతా 6లో

# వికారాబాద్ జిల్లా ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు

- ప్రజలు దీపావళి పండుగను ఆనందంగా జరుపుకోవాలి


రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్




వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (అక్టోబర్ 30):వికారాబాద్ జిల్లా ప్రజలకు రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. చిరు దివ్వెలతో చీకట్లను పారదోలేది దీపావళి, వెలుగులు పంచే దీపావళి ప్రతి ఒక్కరి జీవితంలో వెలుగును ఇవ్వాలని ఆయన కోరారు. పేదలు, రైతుల జీవితాలలో వెలుగులు నింపడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వం లోని తెలంగాణ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని చెప్పారు. తగు జాగ్రత్తలతో కుటుంబ సభ్యులందరు కలిసి దీపావళిని ఆనందంగా జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు.

# దీపావళిని జిల్లా ప్రజలు ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలి

★ బాణా సంచా విషయంలో పిల్లలు - పెద్దలు జాగ్రత్తగా ఉండాలి : జిల్లా కలెక్టర్ గౌతం పోట్రూ




మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (అక్టోబర్ 30)ః దీపావళి పర్వదినాన్ని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని ప్రజలందరూ ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని, ఈ పండగ ప్రజల జీవితాల్లో మంచిని తీసుకురావడంతో పాటు వారి జీవితాల్లో వెలుగులు నింపాలని జిల్లా కలెక్టర్ గౌతం ఆకాంక్షించారు. బుధవారం రోజు దీపావళి పండగను పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ గౌతం దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. దీపావళి పండగ అంటే దుష్టశక్తులపై ధైవశక్తి సాధించిన విజయానికి ప్రతీకగా పండగను జరుపుతామని... అలాగే దీపావళి రోజున లక్ష్మీ, సరస్వతీ పూజలు చేసి ప్రతి ఒక్కరు ఆనందోత్సాహాలతో ఉంటారన్నారు. బాణసంచా విషయంలో పిల్లల పట్ల పెద్దలు అప్రమత్తంగా ఉండాలన్నారు, ప్రజలు తమ తమ రంగాలలో మరింత ఉత్సాహంతో విజయాలు సాధించాలని కలెక్టర్ గౌతం పోట్రూ ఆకాక్షించారు.












### తుర్కయంజాల్ సర్వేనెంబర్ 279లో బోడగుట్టపై కబ్జాదారుల కన్ను, తవ్వకాలను

# నిలిపివేసి వాహనాలను సీజ్ చేసిన రెవిన్యూ అధికారులు





తుర్కయంజాల్, మేజర్ న్యూస్,(అక్టోబర్ 30) : తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధి,రాగన్నగూడ ఏడవ వార్డులోని సర్వేనెంబర్ 279లో గల ప్రభుత్వ భూమిలోని బోడ గుట్టను కొందరు అక్రమార్కులు నిబంధనలకు విరుద్ధంగా భారీ యంత్రాలతో తొలగిస్తున్నారు.కొన్ని ప్రముఖ కార్పొరేట్ సంస్థలకు, రిసార్ట్ లకు రాకపోకలకు రహదారి కోసం సుమారు 25 నుంచి 35 ఫీట్ల ఎత్తులో ఉన్న సహజ సిద్ధంగా ఏర్పడిన బోడగుట్ట ను కొల్లగొడుతుంటే గతంలో రెవెన్యూ అధికారులు పలుమార్లు తవ్వకం పనులను నిలిపివేసి హెచ్చరించారు. అక్రమార్కులు మాత్రం తమకు అడ్డెవ్వరు అన్నట్టు వ్యవహరిస్తూ అవేవీ పట్టించుకోకుండా యధావిధిగా పనులు కొనసాగిస్తున్నారు.విషయం తెలుసుకున్న అబ్దుల్లాపూర్ మెట్టు మండలం తహసీల్దార్ సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు ఆర్ఐ మహమ్మద్ నిజాముద్దీన్ సంఘటన స్థలానికి చేరుకొని గుట్ట తవ్వకం పనులను నిలిపివేయించారు.అనంతరం ఆదిభట్ల పోలీస్ సిబ్బంది సహ కారంతో హిటాచి వాహనాన్ని సీజ్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు.ఈ సందర్భంగా ఆర్ఐ హమ్మద్ నిజాముద్దీన్ మాట్లాడుతూ అబ్దుల్లాపూర్ మెట్టు తహసీల్దార్ సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు సర్వేనెంబర్ 279 లో జరుగుతున్న అక్రమ మైనింగ్ పనులను ఆపడం జరిగిందన్నారు.మైనింగ్ చేపట్టేవారు ఎంతటి వారైనా వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.ఈ కార్య క్రమంలో మండల రెవిన్యూ సిబ్బంది, ఆదిభట్ల పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# కుల గణనను ప్రతిష్ఠాత్మకంగా తీసుకోవాలి



చౌదరిగూడ, మేజర్ న్యూస్ (అక్టోబర్ 30) : కుల గణనను ప్రతిష్ఠాత్మకంగా తీసుకోవాలని చౌదరిగూడ మండల ప్రత్యేకాధికారి తెలిపారు. మండల కేంద్రంలో బుధవారం నాడు కులగణనపై శిక్షణ శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విద్య, సామాజిక, ఆర్థిక, ఉపాది, రాజకీయ కులగణనకు సంబంధించి సమగ్ర వివరాలు నమోదు చేయాలని అన్నారు. అన్యోమరెటర్లకు సర్వేలో చేపట్టాల్సిన చర్యలను వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను సక్రమంగా నిర్వహించాలని సూచించారు. సర్వే చేపట్టే క్రమంలో నైపుణ్యం పాటించాలని అన్నారు. ప్రవర్తన సున్నితంగా ఉండాలని అన్నారు. అనంతరం ఎంపీడీఓ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ పెద ప్రజల జీవితాలకు సంబంధించిన అంశం కాబట్టి వివరాలు సమగ్రంగా పొందు పర్చాలని సూచించారు. అనుమానాలు ఉంటే తీసుకోవాలని అన్నారు. కార్య క్రమంలో ఎంఆర్ఓ జగదీశ్వర్, అన్ని గ్రామాల కార్యదర్శులు, టెక్నికల్ అసిస్టెంట్లు, పీల్డ్ అసిస్టెంట్లు, ఆశావర్కర్లు, రిసోర్స్ పర్శన్లు పాల్గొన్నారు.

# ద్విచక్ర వాహనాల దొంగ అరెస్టు



షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (అక్టోబరు 30) : నివాస సముదాయాల ముందు, వ్యాపార సంస్థల ముందు నిలిపిన వాహనాలే అతడి టార్గెట్.. పక్కాగా రెక్కీ చేస్తూ ఎవరికీ అనుమానం రాకుండా తన వద్ద ఉన్న నకిలీ తాళాలతో వాహనాలను ఎత్తుకెళ్లడం వెన్నతో పెట్టిన విద్య. అలా దొంగిలించిన వాహనాలను అమ్ముకోగా వచ్చిన సొమ్ముతో జల్సాలు చేయడం అలవాటు చేసుకున్న ప్రబుద్ధున్ని షాద్‌నగర్ పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. పట్టణ సీఐ విజయ్‌కుమార్ కథనం మేరకు ఈనెల 24వ తేదీన ఫరూఖ్‌నగర్ మండలం చెల్క చిల్కమర్రి గ్రామానికి చెందిన గురువుల రమేష్ తన ద్విచక్ర వాహనం కనిపించడం లేదని షాద్‌నగర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. బాధితుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేపట్టిన పోలీసులు సీసీ కెమెరాలు పరిశీలించగా పట్టణంలోని గాంధీనగర్ కాలనీకి చెందిన సూరమోని శ్రీశైలం ద్విచక్ర వాహనాలను దొంగిలించినట్లు గుర్తించారు. నిందితుడిని అదుపులోకి తీసుకొని విచారించిన పోలీసులు అతని వద్ద నుండి ఒక ఫ్యాషన్‌ప్రో బైక్, స్ప్లెండర్ ప్లస్ బైక్‌ని స్వాధీనం చేసుకున్నారు. నిందితుడు సూరమోని శ్రీశైలంను బుధవారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. నిందితుడిని గుర్తించి పట్టుకోవడంలో ఎస్ఐ శరత్ కుమార్, కానిస్టేబుల్స్ మోహన్, కరుణాకర్, జాకీర్, రాజు, రఫీలు చాకచక్యంగా వ్యవహరించారని వారికి తగు రివార్డులను ఉన్నతాధికారుల చేతుల మీదుగా అందించడం జరుగుతుందని తెలిపారు.

### ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌ని కలిసిన టిఎస్ యుటిఎఫ్ నాయకులు



శంషాబాద్ మేజర్ న్యూస్ (అక్టోబర్ 30) : శంషాబాద్ మండల టిఎస్ యుటిఎఫ్ నూతన కమిటీ ఎన్నికైన సందర్భంగా రాజేంద్రనగర్ నియోజక వర్గం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ని మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. మండల కమిటీ తరుపున టిఎస్ యుటిఎఫ్ కార్యాలయం కోసం 150 గజాల స్థలం కేటాయించాలని వినతిపత్రం అందించారు. మరియు 317 జీఓ.సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరడం జరిగింది. కొత్తపెన్షన్ విధానాన్ని రద్దు చేసి ఓపీఎస్ పాత పెన్షన్ విధానాన్ని తీసుకుసురావాలని తెలిపారు. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందిచారు. ఈ సందర్భంగా టిఎస్ యుటిఎఫ్ శంషాబాద్ మండల శాఖ తరుపున అధ్యక్షులు ధార బాలరాజు , ప్రధాన కార్యదర్శి ఎస్ నాను, కమిటీ సభ్యులు కే శ్రీనివాస్, వెంకటేష్, టి శ్రీనివాస్, రాములు, భాస్కర్, మధుసూదనాచారి, పి శ్రీనివాస్ గార్లు కమిటీ తరఫున కృతజ్ఞతలు తెలియ జేయడం జరిగింది.

## నవంబర్ 4న చలో హైదరాబాద్‌ను విజయవంతం చేయండి

★ తాజా మాజీ సర్పంచ్‌ల సంఘం మండల అద్యక్షుడు బొడ్డు నాగరాజు గౌడ్



మంచాల, మేజర్ న్యూస్ (అక్టోబర్ 30) : గ్రామపంచాయతీలలో చేపట్టిన అభివృద్ధి పనులకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ నవంబర్ 4న చేపట్టిన చలో హైదరాబాద్ పోరుబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తాజా మాజీ సర్పంచ్‌ల సంఘం మండల అద్యక్షుడు బొడ్డు నాగరాజు గౌడ్ పిలుపునిచ్చారు. బుధవారం ఆయన మండల కేంద్రంలో మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 10 నెలలైనా పెండింగ్ బిల్లులను చెల్లించకపోవడం వల్ల తాజా మాజీ సర్పంచ్‌లు మనోవేదనకు లోనవుతున్నారని ఆయన అన్నారు. అదే విధంగా పనులకు చేసిన అప్పుల భారంతో అనేక మంది తాజా మాజీ సర్పంచ్‌లు ఆత్మహత్యలు చేసుకోవడం జరిగిందని తెలిపారు. కావున మండలంలోని తాజా మాజీ సర్పంచ్‌లు నవంబర్ 4న చేపట్టిన చలో హైదరాబాద్ పోరుబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

### పేదలకు అన్నదానం చేసిన హెల్ప్ ఆన్ వీల్స్ ట్రస్ట్ సభ్యులు బండ్లగూడెం ప్రసాద్ కుటుంబ సభ్యులు




రాజేంద్రనగర్ (మేజర్ న్యూస్ )రాజేంద్రనగర్ బుద్వెల్ లోని జిహెచ్ఎంసి కార్యాలయం పక్కన పేదలకు అన్నదానం చేసిన హెల్ప్ ఆన్ వీల్స్ ట్రస్ట్ వ్యస్థాపకులు బండ్లగూడెం ప్రసాద్ కవిత దంపతులు ఉన్నాంతలో పేదలకు ఎదో రకంగా సహాయం చేయడం మనసుకు ఎంతో ఆనందం కలిగిస్తుంది అని అన్నారు ప్రతి ఒకరు ఏదో రకంగా పేదలకు సహాయం చేయడం అలవాటు చేసుకోవడం ఎంతో పుణ్యం అని అన్నారు.

# నారాయణ పాఠశాలలో దీపావళి వేడుకలు



ఫరూఖ్‌నగర్, మేజర్‌న్యూస్ (అక్టోబరు 30) : పట్టణంలోని నారాయణ పాఠశాలలో దిపావళి పండగ వేడుకలను బుధవారం ఘణంగా నిర్వహించారు. ముందుగా లక్ష్మిదేవి పూజ కార్యక్రమాన్ని విద్యార్థులతో కలసి నిర్వహించి నవంబరు 14 బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులకు నారాయణ ప్రీమియర్ లీగ్ ఆటలపోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఏజిఎం వెంకట్‌రెడ్డి, ప్రిన్సిపల్ మాధవి, ఏఓ శ్రీధర్, ఎడి నేత్ర, వైస్ ప్రిన్సిపల్ సంధ్యారాణి,అనసూయ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



గండిపేట్, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 30) : దీపావళి ఉత్సవాలను పురస్కరించుకొని నార్సింగి కెనరా బ్యాంకులో ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ ఉత్సవాల్లో బ్యాంక్ మేనేజర్ ప్రమోద్, ఆర్పీలు విజయలక్ష్మి, స్రవంతి, స్వప్న, ఫాతిమా, శ్రీజ, అమృత, శరణ్య, దివ్య, సుదేష్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఆర్డీవోకు సన్మానం



కందుకూరు, మేజర్‌న్యూస్ ( అక్టోబర్ 30): కందుకూరు రెవెన్యూ డివిజన్ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన జగదీశ్వర్‌రెడ్డి ఎంఆర్‌పీఎస్ నాయకులు సన్మానించారు. బుధవారం ఆర్డీవో కార్యాలయంలో ఎంఆర్‌పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు కంద పెద్ద నర్సింహ ఆధ్వర్యంలో ఆర్డీవోను మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు కుమార్, యాదయ్య, కృష్ణయ్య, జంగయ్య, లక్ష్మయ్య, అంబేద్కర్ యువజన సంఘం నాయకుడు కొమ్మగళ్ల నర్సింహ, తదితరులు పాల్గొన్నారు.

## నవీన ఆదర్శ పాఠశాలలో దీపావళి సంబరాలు



నవీన ఆదర్శ పాఠశాలలో టపాసులు కాల్చు తున్న విద్యార్థులు

కొడంగల్, మేజర్ న్యూస్ (అక్టోబరు 30): చెడుపై మంచిని సాధించిన విజయానికి గుర్తుగా జరుపుకునే దీపావళి సంబరాలను విద్యార్థులు ఘనంగా జరుపుకున్నారు. బుధవారం కొడంగల్ పట్టణంలోని నవీన ఆదర్శ ఉన్నత పాఠశాలలో ముందస్తుగా దీపావళి సంబరాలు జరుపుకున్నారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు లక్ష్మీదేవి చిత్రపటానికి పూజలు నిర్వహించారు. విద్యార్థులు ఉత్సాహంగా టపాసులు కాల్చుతూ సందడి చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డీవీ.నరేశ్‌రాజ్ విద్యార్థులకు దీపావళి విశిష్టతను వివరించారు. ఒకరికొకరు దీపావళి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అంటువ్యాధులు ప్రబలకుండా చర్యలు

### ● ఎంపీఓ భాస్కర్ గౌడ్



రోడ్డును శుభ్రం చేస్తున్న ఎంపిఓ.

కుల్కచర్ల,మేజర్ న్యూస్ (అక్టోబర్ 30)ః అంటు వ్యాధులు ప్రజలకుండా చర్యలు తీసుకుంటున్నాం అని ఎంపీఓ భాస్కర్ గౌడ్ అన్నారు. బుధవారం కుల్కచర్ల మండల కేంద్రంలోని ప్రధాన చౌరస్తాలో మురుగు రోడ్డుపై పారుతుండటంతో దుర్వాసన ద్వారా, దోమల బెడదతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ట్రాక్టర్ల ద్వారా మట్టిని వేయించి శుభ్రం చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గ్రామంలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిల్ కలెక్టర్ గుడాల రమేష్, యాదయ్య, పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా కర్ణాటక నుండి డీజిల్ తరలిస్తున్న వాహనాన్ని సీజ్ చేసిన కరణ్ కోట్ పోలీసులు

### ● వివరాలు వెల్లడించిన ఎస్ఐ పి. విఠల్ రెడ్డి



తాండూర్ రూరల్, మేజర్ న్యూస్ ( అక్టోబర్ 30) : కర్ణాటక రాష్ట్రంలో డీజిల్ ధరలు తెలంగాణ రాష్ట్రంలో కంటే పది రూపాయలు తక్కువ ఉండడంతో కర్ణాటక రాష్ట్రం నుండి ప్రతిరోజు అక్రమంగా డీజిల్ తరలిస్తున్నట్లు సమాచారం తెలియడంతో కరణ్ కోట్ ఎస్సై విఠల్ రెడ్డి ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి( రిక్కీ) నిర్వహించి బుధవారం కర్ణాటక రాష్ట్రం చించెల్లి నుండి సత్రశాల మీదుగా తెలంగాణ రాష్ట్రం కరణ్ కోట్ మీదుగా వస్తుండగా బెల్కటూరు గ్రామ సమీపంలో పోలీసులు రెక్కి నిర్వహించి అట్టి వాహనాన్ని టీఎస్ 07 యూకే 8505 బుల్లోరా వాహనాన్ని పట్టుకొని సంబంధించిన పత్రాలను అడగగా చూపించకపోవడంతో వాహనాన్ని సీజ్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ విఠల్ రెడ్డి పేర్కొన్నారు.

## కీసర ఆర్‌డీఓ సైదులును కలసిన పి.ఏ.సి.ఎస్ ఛైర్మన్ రామిడి ప్రభాకర్ రెడ్డి



కీసర, మేజర్ న్యూస్ (అక్టోబర్ 30)ః కీసరకు కొత్తగా వచ్చిన ఆర్ డీ ఓ సైదులు ను కీసర పి .ఏ .సి .ఎస్ ఛైర్మన్ రామిడి ప్రభాకర్ రెడ్డి, వైస్ చెర్మన్ పన్నాల బుచ్చి రెడ్డిలు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆర్ డీ ఓ సైదులు కు పుష్ప గుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ చేసిన సీఐ




రికార్డులను తనిఖీ చేస్తున్న దృశ్యం.

యాలాల మేజర్ న్యూస్ (అక్టోబర్ 30)ః మండలంలోని పోలీస్‌స్టేషన్‌ను నూతన తాండూరు రూరల్ సీఐ శ్రీనివాస్ రెడ్డి సామాజిక తనిఖీలో భాగంగా రికార్డులను పోలీసు సిబ్బంది పనితీరు పరిశీలించారు. ఈ సందర్భంగా స్టేషన్ లో పలు రికార్డులను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు.సీఐ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ కు వచ్చే ప్రజల పట్ల మర్యాద పూర్వకంగా ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఎస్ఐ శంకర్ పోలీసు సిబ్బందికి శాంతి భద్రతలు చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై కఠినంగా వ్యవహరించాలని సూచించారు.

## సమాజంలో ఎవరి పౌర హక్కులకు భంగం కలిగించొద్దు

### ● యాలాల ఎస్ఐ శంకర్




సమావేశంలో మాట్లడుతున్న ఎస్ఐ శంకర్

యాలాల మేజర్ న్యూస్ (అక్టోబర్ 30)ః మండలం పరిధిలోని కొకట్ గ్రామంలో పౌరహక్కుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.పౌర హక్కుల గురించి ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని యాలాల తహసీల్దార్ అంజయ్య అన్నారు. కుల వివక్ష,అంటరానితనాన్ని నిర్మూలించాలని,అన్ని కులాలు,వర్గాల వారు సోదరభావంతో మెలగాలని హక్కులకు భంగం కలిగించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఎస్ఐ శంకర్ సోషల్ వెల్ఫేర్ అధికారి వీరనందంతో కలసి అన్నారు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పకబ్బందీగా ఇంటింటి సమగ్ర సర్వే

### ● ఎన్యుమరేటర్, సూపర్ వైజర్లకు శిక్షణ





యాలాల మేజర్ న్యూస్ :(అక్టోబర్ 30)ః మండలం కేంద్రంలో తెలంగాణ ప్రభుత్వం సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను పకడ్బందీగా చేపట్టాలని బుధవారం సమక్షంలో సర్వే ఎన్యుమరేటర్, సూపర్ వైజర్లకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్పెషల్ ఆఫీసర్ సారంగపాణి, ఎంపిఓ యాదయ్య సర్వే నిర్వహణపై అవగాహన కల్పించారు.కుటుంభ సభ్యుల వివరాలు, భూమి,ఆర్థిక విద్య అంశాలను పొందు పర్చాలన్నారు. వివరాలను సేకరించే సమయంలో కుటుంబ యజమాని, సభ్యులతో మర్యాదపూర్వకంగా మెలగాలన్నారు. అప్పడే సర్వేకు అందరి సహకారంతో సర్వేను పకబ్బందీగా నిర్వహించాలని అన్నారు. ఎంపీడీవో పుష్పలీల,ఏపీఓ, ఉపాధ్యాయులు పంచాయతీ కార్యదర్శులు ఆశ కార్యకర్తలు రెవిన్యూ జూనియర్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## ఓటరు జాబితాపై అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలి

### ● జిల్లా అడిషనల్ కలెక్టర్ లింగ్యానాయక్



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా అడిషనల్ కలెక్టర్ లింగ్యానాయక్

కొడంగల్, మేజర్ న్యూస్ (అక్టోబరు 30): ముసాయిదా ఓటరు జాబితాపై అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ లింగ్యానాయక్ అన్నారు. బుధవారం కొడంగల్ తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ బీ.విజయ్‌కుమార్‌తో కలిసి రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముసాయిదా ఓటరు జాబితాపై అభ్యంతరాలు, ఆక్షేపణలు ఉంటే నవంబరు 28లోపు తెలియజేయాలన్నారు. ఓటరు జాబితా కోసం నవంబరు 9, 10 తేదిల్లో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. 18 సంవత్సరాలు నిండిన యువతీ, యువకులు ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా డిప్యూటీ తహసీల్దార్ అనిత, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, రెవెన్యూ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## 1న గ్యార్మీ షరీఫ్ గంధోత్సవ ర్యాలీ



విలేకరులతో మాట్లాడుతున్న మైనారిటీ నాయకులు

కొడంగల్, మేజర్ న్యూస్ (అక్టోబరు 30): గ్యార్మీ షరీఫ్ ఉత్సవాల్లో భాగంగా ఈ నెల 1న గంధోత్సవ ర్యాలీ నిర్వహించనున్నట్లు మైనారిటీ నాయకులు ఎస్‌బీ. గుల్షన్ తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ నెల 1న ప్రత్యేక ప్రార్థనల అనంతరం జామే మస్జిద్ నుంచి పోలీస్‌స్టేషన్ సమీపంలో గల మహిబూబ్‌సుభానీ దర్గా వరకు ర్యాలీతో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించను న్నట్లు తెలిపారు. అనంతరం సాయంత్రం అన్నదానం ఉంటుందన్నారు. అదే విధంగా 2న జామే మస్జిద్‌లో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. ముస్లిం సోదరులు, యువకులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. సమావేశంలో ఎండీ.సర్తాజ్ హుసేన్, మీర్జా నిసార్ బేగ్, షేక్ ఖాలీద్, ఎండీ.ఆబీద్, ఎండీ.ఆమేర్ హుసేన్, సుల్తాన్ నసీరుద్దీన్ సైఫన్, సయ్యద్ అర్షద్ అలీ ఖాద్రి పాల్గొన్నారు.

## పాఠశాలలో దీపావళి సంబరాలు





దీపావళి సంబరాల్లో విద్యార్థులు

కొడంగల్, మేజర్ న్యూస్ (అక్టోబరు 30):

కొడంగల్ పట్టణంలోని శ్రీ నేతాజీ విద్యాభవన్ పాఠశాలలో బుధవారం ముందస్తు దీపావళి సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. పాఠశాలలో లక్ష్మీదేవి చిత్రపటానికి ఉపాధ్యాయులు, విద్యార్థులు పూజలు నిర్వహించారు. విద్యార్థులు ఉత్సాహంగా టపాసులు కాల్చుతూ సందడి చేశారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ అభిలాష్‌రెడ్డి, ప్రిన్సిపాల్ వంశీ మాట్లాడుతూ చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా దీపావళి సంబరాలు జరుపుకుంటారని విద్యార్థులకు వివరించారు. విద్యార్థులకు పండగల గురించి తెలియజేసేందుకు ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి, షాదిముబారక్ చెక్కులు లబ్ధిదారులకు అందచేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



రాజేంద్రనగర్ (మేజర్ న్యూస్ )రాజేంద్రనగర్ తహసీల్దార్ కార్యాలయం వద్ద రాజేంద్రనగర్ మండలంలోని లబ్ధిదారులకు 488 షాదీ ముబారక్,138 కల్యాణ లక్ష్మి,మొత్తం 665 చెక్కులను లబ్ధిదారులకు అందచేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు వినియోగించుకొని ఆర్థికంగా లబ్ధిపొందాలన్నారు. పేదింటి యువతుల వివాహానికి కళ్యాణలక్ష్మి,షాదీముబారక్ పథకాలు ఎంతో లబ్ధి చేకూరుస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమం లో తహసీల్దార్ రాములు డివిజన్ కార్పొరేటర్లు, నాయకులు పాలుగోన్నారు

# రూ. 3లక్షల ఎల్‌వోసీ చెక్కు అందజేత

★ టిపిసిసి సభ్యులు, ఆదిభట్ల మున్సిపాలిటీ చైర్మెన్ మర్రి నిరంజన్ రెడ్డి



మంచాల, మేజర్ న్యూస్ (అక్టోబర్ 30) : మండలంలోని జాపాల గ్రామానికి చెందిన నోముల కుమార్ తన కుమారుని వైద్యం కోసం మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సహకారంతో మంజూరైన రూ. 3లక్షల ఎల్‌వోసీ చెక్కును బుధవారం టిపిసిసి సభ్యులు, ఆదిభట్ల మున్సిపాలిటీ చైర్మెన్ మర్రి నిరంజన్ రెడ్డి బాధితునికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రదీప్ రెడ్డి, ఓరుగంటి మహేష్ గౌడ్ తదితరులు ఉన్నారు.

# ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి : ఎమ్మెల్యే కాలె యాదయ్య

చేవెళ్ల, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 30) : అర్హులైన ప్రతి ఒక్కరు ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. చేవెళ్ల నియోజకవర్గంలోని 97మంది లబ్ధిదారులకు మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కాలె యాదయ్య లబ్ధిదారులకు అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటుందన్నారు. ఆరు గ్యారంటిలను అమలు చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. పేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి వరంలాంటిదని, ఆపదలో ఉన్న వ్యక్తులను ఆదుకునేందుకు ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ప్రభుత్వ పథకాలను లబ్ధిదారులకు అందేలా కృషి చేస్తానని తెలిపారు. ఈకార్యక్రమంలో చేవెళ్ల సహకార సంఘం చైర్మెన్



దేవర వెంకట్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మెన్ పెంటయ్యగౌడ్, వైస్ చైర్మెన్ బ్యాగరి రాములు, మండల పార్టీ అధ్యక్షులు వీరేందర్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు ఆగిరెడ్డి, మాజీ ఎంపీటీసీ గుండాల రాములు, మాజీ ఉపసర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్, సీనియర్ నాయకులు కృష్ణారెడ్డి తదితరులు ఉన్నారు.

# డ్రగ్స్ నియంత్రణపై యువత చైతన్యం కావాలి



శంషాబాద్ మేజర్ న్యూస్ (అక్టోబర్ 30) : శంషాబాద్ పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ రేందర్ రెడ్డి ఆధ్వర్యంలో కాచారం గ్రామ పరిధిలో గల వర్ధమాన్ ఇంజనీరింగ్ కాలేజీలో యువత డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలకు బానిసలు అవ్వడం వల్ల జరిగే దుష్పరిణామాలు వాటి గురించి డ్రగ్స్ కి వ్యావథతిరేకంగా చైతన్య ర్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య సాయి చైతన్య, ఐపీఎస్ , టిజిఎన్‌ఎబి, రాజేష్, డీసీపి శంషాబాద్, రామ్ కుమార్, అడిషనల్ డిసీపి శంషాబాద్, కెఎస్ రావు ఏసీపీ శంషాబాద్, హరిశ్చంద్ర రెడ్డి డిఎస్పీ సుబ్బిరామిరెడ్డి డిఎస్పీ , శ్రీనివాస రావు ఇన్స్పెక్టర్, ఇతర పోలీస్ స్టేషన్ సిబ్బంది, కాలేజీ సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాలేజీ విద్యార్థుల చేత డ్రగ్స్ రహిత సమాజం కోసం ప్రతిజ్ఞ చేయించారు.

# ఇనాం భూములను మార్పిడి చేసిన వారిపై అధికారులు చర్యలు తీసుకోవాలి

★ నేదునూరులో దళితుల ఆందోళన



కందకూరు, మేజర్‌న్యూస్ ( అక్టోబర్ 30): దళితులకు చెందిన ఇనాం భూములను రికార్డులు మార్పిడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని దళితులు ఆందోళన చేశారు. మండలంలోని నేదునూరు రెవెన్యూ పరిధిలోని సర్వేనంబర్ 154లో 1-35 గుంటల ఇనాం భూమి ఎలాంటి ఫైల్ నంబర్ లేకుండా మునగాల వెంకట్ రెడ్డి పేరును రికార్డులలో ఎక్కించారని గ్రామానికి చెందిన పేద దళితరైతులు గత మూడు రోజులుగా పోరాటం చేస్తున్నారు. పోరాటంలో భాగంగా బుధవారం నేదునూరు గ్రామ శాఖ కార్యదర్శి మిద్దె యాదయ్య అధ్యక్షతన సీపీఎం పార్టీ కందుకూరు మండల కమిటీ సభ్యులు బుట్టి బాల్ రాజ్ సంఘీభావం తెలుపుతూ.. గత 40 సంవత్సరాలు ఇనాం భూమి పట్టా కాలంలో వచ్చి ఎలాంటి ఫైల్ నెంబర్ లేకుండా ఇతరుల పేరును ఎక్కించడం ఎంతవరకు సమజసం అని ప్రశ్నించారు. ఇనాం భూమి పేద రైతులకు దక్కే వరకు సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సీపీఎం పార్టీ మండల కార్యదర్శి బి.శ్రీనివాస్,గ్రామ కమిటీ సభ్యులు కుమార్, గ్రామ పెద్దలు రంగని జంగయ్య, రంగని చెన్నయ్య, ఆదిరాల నర్సింహ, నాగని యాదయ్య, మిద్దె రాజయ్య, గోపని శ్రీనివాస్, బొర్ర సురేష్, మహిళలు పాల్గొన్నారు.

# బీజేఎంసీ 18 వ వార్డులో ప్రజల సమస్యల పరిష్కారానికి చొరవ

- కార్పొరేటర్ గోకరి శ్రీలత సురేష్‌గౌడ్




గండిపేట్, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 30) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని 18 వ వార్డులోని ప్రజలకు మంచినీటి సమస్య రాకుండా చర్యలు తీసుకుంటానని కార్పొరేటర్ గోకరి శ్రీలత సురేష్‌గౌడ్ అన్నారు. డివిజన్‌లో ఎలాంటి సమస్యలు ఉన్నా వాటి పరిష్కారానికి చొరవతో పని చేస్తున్నట్లు తెలిపారు. రాధా రియాలిటీ కాలనీలో కాలనీవాసులు చాలా కాలంగా ఎదురు చూస్తున్న మంచినీటి కలను గత కొన్ని రోజుల నుంచి పైపులైన్‌లు వేయించి ఇటివల ఇప్పించారు. కాలనీవాసుల కల నెరవేర్చిన ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్, స్థానిక కార్పొరేటర్ గోకరి శ్రీలత సురేష్‌గౌడ్, కాలనీవాసులు సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ గోకరి శ్రీలత సురేష్‌గౌడ్ మాట్లాడుతూ.. డివిజన్‌లో ఇప్పటికే ఎమ్మెల్యే సహకారంతో అనేక అభివృద్ధి కార్యక్రమాలు రూపొందించడం జరుగుతుందని వివరించారు. ఈ మేరకు ఎమ్మెల్యే సానుకూలంగా ఉన్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు సంతోషం వ్యక్తం చేశారు.

# దీపావళి ప్రజలందరి జీవితాల్లో వెలుగులు నింపాలి

- గూడూరు తాజా మాజీ ఉపసర్పంచ్ దయానంద్ గుప్త

కొత్తూరు, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 30): తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఆవిర్భావ అనంతరం గడిచిన పదేండ్ల కాలంగా సాగిన నియంత పాలనలో అష్టకష్టాలకు గురైన తెలంగాణ ప్రజలందరికి ప్రస్తుత ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలతో ఈ దీపావళి అన్నివర్గాల జీవితాల్లో వెలుగులు నింపనున్నట్లు కొత్తూర్ మండలం గూడూరు తాజా మాజీ ఉపసర్పంచ్, కాంగ్రెస్ సీనియర్ నేత ఉప్పల దయానంద్ గుప్త అన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామిలను తూచా తప్క అమలుచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం రాబోవు రోజుల్లో మరిన్ని ప్రజాకర్షక పథకాలను పకడ్బందీగా అమలుచేసి అన్నివర్గాల మన్ననలు చూరగొంటుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈమేరకు బుధవారం దయానంద్ గుప్త మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ కొత్తూర్ మండల ప్రజలందరికి దీపావళి శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సహకారంతో షాద్‌నగర్ నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిషలు కృషిచేస్తున్న తెలంగాణ ప్రభుత్వ రంగసంస్థల చైర్మన్, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కృషితో నియోజకవర్గం అన్నిరంగాల్లో అభివృద్ధి చెంది ఈ ప్రాంత ప్రజలంతా ఆనందమయ జీవితాలను గడుపడం ఖాయమని దయానంద్ గుప్త ధీమా వ్యక్తం చేశారు.



# భవిష్యత్ తరాల కోసం భూగర్భ జలాల సంరక్షణపై దృష్టి సారించాలి

**● జిల్లా భూగర్భ జల శాఖ అధికారి రవిశంకర్**




సమావేశంలో మాట్లాడుతున్న డిజిడబ్ల్యూ రవి శంకర్.

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(అక్టోబర్ 30):భవిష్యత్ తరాల కోసం భూగర్భ జలాల సంరక్షణపై దృష్టి సారించాలని జిల్లా భూగర్భ జల శాఖ అధికారి రవిశంకర్ తెలిపారు.భూగర్భ జల శాఖ ఆధ్వర్యంలో బుధవారం కొత్తగడి పాఠశాలలో సీడ్ స్వచ్ఛంద సంస్థ నేషనల్ హైడ్రాలోజి ప్రాజెక్ట్ ద్వారా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డిజిడబ్ల్యూ రవి శంకర్ మాట్లాడుతూ...జిల్లాలో సాగునీటి ప్రాజెక్టులు లేనందున, వ్యవసాయ రంగం భూగర్భ జలాలపై ఆధారపడి ఉందని ఈ పరిస్థితుల్లో భూగర్భ జలాలు పెంపొందించేందుకు రైతులు పొలాల్లో వర్షపు నీరును ఒడిసి పట్టడానికి, నీటి కుంటల నిర్మాణాలను చేపట్టాలన్నారు. జిల్లాలో ప్రధానంగా భూగర్భజలాల అదనపు వినియోగం మరియు వృధాను నియంత్రించడానికి, ఆరుతడి పంటలను ఎంచుకొని బిందు సేద్యం పద్ధతులను పాటించాలని తెలిపారు. బోర్ వెల్ పాయింట్ కోసం రైతులు కొబ్బరికాయ పద్ధతులు అనుసరించకూడదని, రైతులు భూగర్భ జల శాఖను సంప్రదిస్తే బోర్ వెల్ పాయింట్ కోసం శాయంగా సర్వే చేసి ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి హాజరైన సీడ్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి ఎస్. నాగబ్రహ్మ చారి మాట్లాడుతూ... అవగాహన కార్యక్రమాలతో విద్యార్థుల ద్వారా వారి తల్లితండ్రులకు, ఇతర రైతులకు, మహిళలకు భూగర్భ సంరక్షణ పద్ధతులు, నీటి పొదుపు వివరాలను తెలియ చెప్పాలనేదే తమ సంస్థ ప్రధాన ఉద్దేశ్యమన్నారు.ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం, వక్తృత్వ పోటీలు ద్వారా విద్యార్థులను అలోచింప చేసి వారికీ బహుమతులు అతిధుల ద్వారా అందచేయడం జరిగింది.అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న రైతులు, విద్యార్థులచే జల ప్రతిజ్ఞ చేయించడం జరిగింది.భూగర్భజలాల ప్రాముఖ్యత, సవాళ్లు మరియు స్థిరమైన భూగర్భజల నిర్వహణ చర్యల గురించి విద్యార్థులకు మ్యాజిక్ షో ద్వారా వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా భూగర్భ జాలశాఖ హైడ్రో జియోలాజిస్ట్ వజీయుద్దిన్, డాక్టర్ కె. భాగ్య, జియోఫిసిస్ట్ వ్యవసాయ విస్తరణ అధికారి సరిత, ప్రధానోపాధ్యాయులు వీరకాంతం, దత్తత్రేయ, కేశవపల్లి, వికారాబాద్ ఎఫ్పిఓ డైరెక్టర్‌లు అంజయ్య, వాళ్య, సీడ్ స్వచ్ఛంద సిబ్బంది రవికుమార్, అమరేశ్వర చారి, మేజీషియన్ మాధవరావు తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ పథకాలు పేదలకు అందే దిశగా

# సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే...

**● జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్ వెల్లడి**



శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ సుధీర్ .

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(అక్టోబర్ 30):ప్రభుత్వ పథకాలు పేద ప్రజలకు అందే దిశగా సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) సుధీర్ తెలిపారు.బుధవారం సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వేపై కలెక్టరేట్ సమావేశ మందిరంలో వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని మెప్మా సిబ్బంది, ఆశ వర్కర్లు, రిసోర్స్ పర్సన్, అంగన్వాడి టీచర్లకు మాస్టర్ ట్రైనర్ల ద్వారా శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్ ఎన్యుమరేటర్లకు సర్వేలో చేపట్టాల్సిన విధి విధానాలపై మార్గదర్శకాలను సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలన్నారు. సర్వే చేపట్టే క్రమంలో జ్ఞానము, నైపుణ్యం తో పాటు తమ ప్రవర్తన వైఖరి సున్నితంగా ఉండవలసిన అవసరం ఉందని ఆయన ఆయన హితవు పలికారు. ప్రజల జీవితాలకు సంబంధించిన విషయం కాబట్టి ప్రొఫార్మాను క్షుణ్ణంగా చదివి ఎలాంటి తప్పులు లేకుండా వివరాలను పొందుపరచాలని ఆయన సూచించారు. ఏమైనా సందేహాలు ఉంటే నివృత్తి చేసుకొని ఇచ్చిన ఫారాల్లో సమాచారాన్ని క్రోడీకరించాలని ఆయన తెలిపారు. తొందరపాటుతో కాకుండా అప్రమత్తంగా వుంటూ ఓపిగ్గా, మన బాధ్యతగా విధులను నిర్వహించాలని ఆయన సూచించారు.ఈ శిక్షణ కార్యక్రమంలో సిపిఓ అశోక్, మున్సిపల్ కమిషనర్ జాకీర్ అహ్మద్, మెప్మా పీడీ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.



శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న సంబంధిత అధికారులు.

# ధాన్యం సేకరణలో జాగ్రత్తలు తప్పనిసరి

**● ధాన్యం సేకరణ సమీక్షా సమావేశంలో అదనపు కలెక్టర్ డి.విజయేందర్ రెడ్డి**



సమావేశంలో అదనపు కలెక్టర్ డి. విజయేందర్‌రెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (అక్టోబర్ 30): ఖరీఫ్ వరి ధాన్యం సేకరణలో అన్ని జాగ్రత్తలు తప్పనిసరి తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ డి.విజయేందర్ రెడ్డి పౌరసరఫరాల శాఖ అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా పౌరసరఫరాల శాఖ మేనేజర్ ఎల్. సుగుణ బాయి అధ్యక్షతన, వ్యవసాయ విస్తరణ అధికారి చంద్రకళ, జిల్లా కో - అపరేటివ్ శాఖ అధికారి వెంకట్ రెడ్డి, సొసైటి ఛైర్మన్లు, ధాన్య సేకరణ కేంద్రాల ఇంచార్జీ లు, రైస్ మిల్లుల యజమానులతో అదనపు కలెక్టర్ సమిక్షా సమావేశం నిర్వహించారు. ఇందులో, వానాకాలం 2024-25 కాలానికి సంబంధించి 'ధాన్యం సేకరణ' పై చర్చించారు. ప్రభుత్వం, రాష్ట్రంలో మొదటి సారిగా రేషన్ కార్డుదారులకు జనవరి 2025 నుండి సన్న బియ్యం పంపణీకి నిర్ణయం తీసుకున్నదని అందులో భాగంగా రైతుల నుంచి క్వింటాలుకు రూ.500ల అదనపు బోనస్ తో సన్న ధాన్యంను, ధాన్యం కొనుగోలు కేంద్రాల సేకరణకు అనుమతి ఇచ్చిందన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి మాట్లాడుతూ... ఏ.ఈ.వో లు ముందస్తుగా రైతులకు అవగాహణ కల్పించాలన్నారు. ముఖ్యంగా తడి, తాలు, దుమ్ము లేకుండా ధాన్యాన్ని తూర్పారబట్టి, ఆరబెట్టి కొనుగోలు కేంద్రాలకు తీసుకు వచ్చేలా చూడాలన్నారు. వరికోత సమయంలో వరి నూర్పిడి యంత్రాల వారితో మాట్లాడి ఒక క్రమపద్ధతిలో ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి వచ్చేట్టు చూడాలన్నారు. ఆ తదుపరి ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే ధాన్యం మన జిల్లాలో కొనుగోలు కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.సన్న వడ్లు కొనుగోలు సమయంలో ఒకే కేంద్రంలో సన్న ధాన్యానికి దొడ్డ ధాన్యానికి వేరు వేరుగా ప్రత్యేక విభాగాలు ముందస్తుగా ఏర్పాటు చేసుకోవాలన్నారు. సన్న ధాన్యం గన్ని బాగులపై ' ఎస్ ' అనే అక్షరంతో పాటుగా జిల్లా సెంటర్ కోడ్ ఉండునట్లు చుసుకోవాలన్నారు. అలాగే, సన్న ధాన్యం లోడును దొడ్డ ధాన్యం లోడ్ లను వేరు వేరుగా రైస్ మిల్లులకు పంపాలన్నారు. ఆ మేరకు రిజిస్టర్లను ప్రత్యేకంగా ఏర్పాటు చేసుకోవాలని ఆయా కొనుగోలు కేంద్రాల ఇంచార్జి లను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల వద్ద ప్రభుత్వ నియమాల ప్రకారం అన్నీ రకాల ఏర్పాట్లు చేసుకోవాలని ఆదేశించారు. రైతులు తమ ధాన్యం అమ్మిన 48 గంటలలో నేరుగా వారి ఖాతాలో డబ్బులు జమచేయడం జరుగుతుందని అదనపు కలెక్టర్ డి. విజయేందర్ రెడ్డి పేర్కొన్నారు.



# పెద్దేముల్ తహసీల్దార్‌గా వెంకటేష్ ప్రసాద్...

**● రెవెన్యూ సమస్యల సత్వర పరిష్కారం చేసే ప్రయత్నం చేస్తా... ● నూతన తహసీల్దార్ వెంకటేష్ ప్రసాద్**




బాధ్యతలు చేపడుతున్న తహసీల్దార్ వెంకటేష్ ప్రసాద్.

పెద్దేముల్, మేజర్ న్యూస్(అక్టోబర్ 30): పెద్దేముల్ నూతన తహసీల్దార్‌గా వై.వెంకటేష్ ప్రసాద్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఇది వరకు పెద్దేముల్ తహసీల్దార్‌గా పనిచేసిన కిషన్ దుద్యాల్ తహసీల్దార్‌గా బదిలీ కాగా ఆయన స్థానంలో దుద్యాల తహసీల్దార్‌గా పనిచేసిన వెంకటేష్ ప్రసాద్‌ను నియమించారు.ఈ సందర్భంగా నూతన తహసీల్దార్ వెంకటేష్ ప్రసాద్ తన చాంబర్‌లో బాధ్యతలు చేపట్టారు.అనంతరం ఆయన మాట్లాడుతూ..... మండలంలో నెలకొన్న భూ సమస్యలు అంచలంచలుగా పరిష్కారిస్తానని, అందుకు మండల ప్రజలు సహకరించాలని కోరారు. కాగా గత 15 నెలలు పెద్దేముల్ తహశీల్దార్‌గా పనిచేసిన కిషన్ దుద్యాల మండలానికి బదిలీ అయ్యారు.15 నెలలుగా పెద్దేముల్ తహశీల్దార్‌గా పనిచేసిన కిషన్ అతి కొద్ది కాలంలోనే మండలంలో నెలకొన్న వివిధ సమస్యలకు పరిష్కారం చూపారు. అందరితో కలివిడిగా ఉండి, పెద్దేముల్ ప్రజల మన్నలను పొందారు.మంచి మనిషిగా పేరు తెచ్చుకున్న తహశీల్దార్ కిషన్ బదిలీపై వెల్లడాన్ని మండల ప్రజలు జీర్ణించుకోలేక పోయారు.

# తాండూర్ రూరల్ నూతన సీఐ శ్రీనివాస్ రెడ్డిని కలిసిన పెద్దేముల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు

**● స్టేట్‌లో బెస్ట్ ఫర్ఫామెన్స్ పొందిన ఎస్ఐ విఠల్ రెడ్డికి సన్మానం**




సీఐ,ఎస్ఐలను సన్మానిస్తున్న పెద్దేముల్ కాంగ్రెస్ నేతలు.

పెద్దేముల్,మేజర్‌న్యూస్(అక్టోబర్ 30):తాండూరు రూరల్ సీఐగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన శ్రీనివాస్ రెడ్డిని బుధవారం సీఐ కార్యాలయంలో పెద్దేముల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలు పుష్పగుచ్ఛంతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం తెలంగాణ రాష్ట్రంలోనే బెస్ట్ ఫర్ఫామెన్స్ 7వ ర్యాంకు పొందిన కరణ్‌కోట్ ఎస్ఐ పి.విఠల్ రెడ్డిని సన్మానించారు.ఈ కార్యక్రమంలో కోట్ పల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎస్.నారాయణ రెడ్డి,పెద్దేముల్ మండల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, తాండూర్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ జితేందర్ రెడ్డి,సీనియర్ నాయకులు కొమ్ము గోపాల్ రెడ్డి,పి.మహిపాల్ రెడ్డి,డివై. నరసింహులు, సాయిని శ్రీనివాస్ రెడ్డి,విద్యాసాగర్, ఇందూర్ ప్రకాష్,కోహీర్ రవి, పాల్గొన్నారు.

# కులగణన సర్వేను పకడ్బందీగా చేపట్టాలి

**జిల్లా అడిషనల్ కలెక్టర్ లింగ్యానాయక్**



కొడంగల్, మేజర్ న్యూస్ (అక్టోబరు 30): ప్రభుత్వం చేపట్టిన కులగణన సర్వేను పకడ్బందీగా చేపట్టాలని వికారాబాద్ జిల్లా అడిషనల్ కలెక్టర్ లింగ్యానాయక్ తెలిపారు. బుధవారం కొడంగల్ పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్యూమరేటర్‌లకు నిర్వహించిన శిక్షణలో ఆయన పాల్గొని మాట్లాడారు. నవంబరు 6 నుంచి ప్రారంభమయ్యే కులగణనలో సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ కుల సర్వేను పారదర్శకంగా నిర్వహించాలన్నారు. ప్రభుత్వం జారీ చేసిన ప్రశ్నావళికి సంబంధించిన వివరాలను ఇంటింటికి వెళ్లి సేకరించాలన్నారు. సర్వే పారదర్శ కంగా ఉండాలని, సర్వేలో ఎలాంటి తప్పులు లేకుండా పక్కాగా చేయాలన్నా రు. ఏ ఒక్క విషయం తప్పి పోకుండా అన్నీ వివరాలను సేకరించా లన్నారు. వివరాల సేకరణ అనంతరం డేటా ఎంట్రీ సైతం పక్కాగా నిర్వహిం చాలన్నా రు. ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ శాఖ అధికారి, కొడంగల్ మండల ప్రత్యే కాధికారి జ్ఞానేశ్వర్, ఎంపీడీవో ఉషశ్రీ, కొడంగల్, దుద్యాల తహసీల్దార్ లు బీ.విజయ్ కుమార్, వెంకటేశ్‌ప్రసాద్, ఎంపీవో జైపాల్‌రెడ్డి, ఎంపీడీవో కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ బాలకృష్ణారెడ్డి, మున్సిపల్ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేపై ఎన్యుమరేటర్లకు అవగాహన సమావేశం

## ★నవంబర్ 6నుండి ప్రారంభించబడే సర్వేను సమర్ధవంతంగా నిర్వర్తించాలి : ఎంపిడిఓ కుసుమమాధూరి





ఆమనగల్లు, మేజర్‌న్యూస్(అక్టోబర్ 30): రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నవంబర్ 6నుండి ప్రారంభించబడే సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ కుల గణణ సర్వేపై బుధవారం ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక మండలపరిషత్ సమావేశ భవనంలో చేపట్టిన ఈ సమావేశానికి ఎంపిడిఓ కుసుమమాధూరి, మండల ప్రత్యేక అధికారిణి, తహసీల్దార్‌లు హాజరయ్యారు. ఈసందర్భంగా సర్వేలో పాల్గొనే ఐకెపి విఓఏలు, ఆశాకార్యకర్తలు, అంగన్వాడీ టీచర్లు, పంచాయతీ కార్యదర్శులు, సూపర్‌వైజర్లకు ఇంటింటికి తిరిగి ప్రజల నుండి 50 ప్రశ్నలతో కూడిన వివరాల ఫారమ్ పూర్తిచేసే విధానంను క్షుణ్ణంగా వివరించారు. ఈ సమావేశంలో మండల పరిషత్ సీనియర్ అసిస్టెంట్, మండలంలోని వివిధ గ్రామాల ఐకెపి విఓఏలు, ఆశాకార్యకర్తలు, అంగన్వాడీ టీచర్లు, పంచాయతీ కార్యదర్శులు, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

# కుల సర్వేపై అధికారులకు శిక్షణ..






మణికొండ, మేజర్ న్యూస్(అక్టోబర్ 30)ః తెలంగాణ ప్రభుత్వం చెపట్టబోతున్న సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ మరియు కుల సర్వే గురించి ఎన్యుమరేటర్స్‌గా నియమించబోతున్న సిబ్బందికి మణికొండ మున్సిపల్‌ని పంచవటి కాలనీ కమ్యూనిటి హాల్ యందు మనికొండ మున్సిపల్ కమిషనర్ ప్రదీప్‌కుమార్ ఆద్వర్యంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మేనేజర్ శ్రీధర్, డిప్యూటి ఈఈ శివసాయి, ఏఈఈ. సంజయ్, టిపిఓ సంతోష్‌సింగ్, టిఎమ్‌సి లక్ష్మి, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## నిబంధనలకు విరుద్ధంగా నడిపే ప్రైవేట్ స్కూళ్ళపై చర్యలు చేపట్టాలి

### – ఎంఈఓ పాండుకు వినతిపత్రం అందజేసిన పిడిఎస్‌యు నాయకులు



ఆమనగల్లు , మేజర్‌న్యూస్ (అక్టోబర్ 30): ఆమనగల్లు పట్టణంతో పాటు మండలంలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న ప్రైవేట్ పాఠశాలలను తక్షణమే సీజ్ చేసి నిర్వాహకులపై కఠినచర్యలు చేపట్టాలని కోరుతూ బుధవారం పిడిఎస్‌యు విద్యార్థి సంఘం నాయకులు మండల విద్యాధికారి పాండుకు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఆమనగల్లు పట్టణంలో నిబంధనలు పాటించకుండ, బాలురు, బాలికలకు ఒకే మూత్రశాల , మరుగుదొడ్లను ఏర్పాటుచేసిన లెనోరా ఫ్రైడ్ ప్రైవేట్ పాఠశాల పైన సమగ్ర విచారణ చేపట్టి చర్యలు చేపట్టాలని కోరారు. అదేవిధంగా ఆమన్‌గల్లులో ఉన్న అన్ని ప్రైవేట్ స్కూళ్లలో ప్రభుత్వ నిబంధనలు పాటిస్తున్నారా లేక అన్న వివరాలను సమాచార హక్కుచట్టం ద్వారా ఎంఇఓను కోరినట్లు పిడిఎస్‌యు నాయకులు తెలిపారు. వినతిపత్రం అందజేసినవారిలో పిడిఎస్‌యు నాయకులు సంతోష్, నితిన్, మల్లేష్,, చింటూ తదితరులున్నారు.

## సీపీఐ 100 ఆవిర్భావ వేడుకలను విజయవంతం చేయాలి

### –సీపీఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 30) ఃసీపీఐ వందేళ్ల ఆవిర్భావ వేడుకలను విజయవంతం చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య అన్నారు. బుధవారం చేవెళ్లలో ఆవిర్భావ వేడుకలపై సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... బ్రిటీష్ పాలకుల అకృత్యాలు, దుర్మార్గాలు కొనసాగుతున్న కాలంలో సీపీఐ వాటికి వ్యతిరేకంగా పోరాడి ప్రజలను, దేశాన్ని కాపాడిందన్నారు. జిల్లావ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లో సభలు, సమావేశాల ద్వారా సీపీఐ విశిష్టతను మరింత పెంచాలన్నారు. డిసెంబర్ 25నాటికి సీపీఐ వందేళ్లు పూర్తి చేసుకున్న ఏకైక పార్టీ అని ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర సమితి సభ్యుడు కె.రామస్వామి, జిల్లా కార్యవర్గ సభ్యులు ప్రభులింగం, మండల కార్యదర్శి సత్తిరెడ్డి,పి.సుదీర్, కె.శ్రీనివాస్, నక్కలి జంగయ్య తదితరులు ఉన్నారు.

## బీజేఎంసీలో ఎన్యుమరేటర్లకు సర్వే శిక్షణ కార్యక్రమం

### – పాల్గొన్న మేయర్ మద్దెల లతా ప్రేమ్‌గౌడ్



గండిపేట్, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 30) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో తెలంగాణ ప్రభుత్వం చేపట్టబోయే సర్వేను ఎలాంటి అవాంతరాలు లేకుండా చేపట్టడం జరుగుతుందని మేయర్ మద్దెల లతా ప్రేమ్‌గౌడ్ అన్నారు. సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే కార్యక్రమంలో భాగంగా ఎన్యుమరేటర్ల శిక్షణ కార్యక్రమాన్ని లార్డ్స్ కాలేజీ, షాదాన్ కాలేజీ, ఎస్ఎంపీ మోడల్ స్కూళ్లల్లో నిర్వహించారు. ఈ మేరకు మేయర్ మద్దెల లతా ప్రేమ్‌గౌడ్, కమిషనర్ శరత్‌చంద్రతో కలిసి పరిశీలించారు. అనంతరం మేయర్ మాట్లాడుతూ.. కార్పోరేషన్‌లో ప్రజలకు వద్దకు అధికారులు వివరాల సేకరణకు వస్తారని తెలిపారు. ప్రజలు ఎన్యుమరేటర్లకు సహకరించాలని, వారు అడిగే వివరాలను తప్పకుండా అందించాలన్నారు. ఈ సర్వేలో భాగంగా అధికారులు మొత్తం రెండు విభాగాలుగా వివరాలు సేకరించనున్నారని తెలిపారు. కుటుంబ యజమాని కుటుంబ సభ్యుల వ్యక్తిగత వివరాలు, కుటుంబ వివరాలు, అధికారులు నమోదు చేసుకోనున్నారని తెలిపారు. ఈ మేరకు సహకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈఈ జీ.యాదయ్య, ఏఈ రాజ్‌కుమార్, మేనేజర్ ఈ.మంజులత మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నిద్రపోతున్న నిఘా నేత్రాలు

**మొదటిపేజీ తరువాయి...** కార్పోరేషన్ పరిధిలోని హైవేలు, కూడళ్లల్లో ట్రాఫిక్ సిగ్నళ్ల వద్ద సీసీ కెమెరాలు పని చేయక ప్రజలు అనేక అవస్థలు పడుతున్నారు. కార్పోరేషన్ పరిధిలోని బీజాపూర్ హైవేపై సన్‌సిటీ ప్రధాన కూడలిలో ఏర్పాటు చేసిన నిఘా నేత్రాలు పని చేయడం లేదు. ఆ నిఘా నేత్రాలు అలంకార ప్రాయంగా మారాయని స్థానికులు ఎద్దేవా చేస్తున్నారు. ప్రతినిత్యం వందలాది వాహనాలతో రద్దీగా ఉండే బీజాపూర్ హైవే ఎన్నో ప్రమాదాలు అసాంఘిక కార్యకలాపాలు జరుగుతూనే ఉంటాయి. వాటిని నియంత్రించడానికి నేరాలను అరికట్టడానికి పోలీసు విభాగం ఏర్పాటు చేసిన ఈ నిఘా నేత్రాలు కొన్ని మాత్రమే పని చేస్తున్నాయి. ఆ నిఘా నేత్రాలు ఉన్నాయని ఎవరు కూడా నిర్భయంగా ఉండకండి అని స్థానికులు వాటిని చూసి వెక్కిరిస్తున్నారు.

పని చేయడం లేదని తెలిసినా..?

కార్పోరేషన్ పరిధిలో సీసీ కెమెరాలు పని చేయడం లేదని పోలీసు అధికారులకు తెలిసినా వాటికి మరమ్మతులు చేయాలనే కనీస కార్యాచరణను అధికారులు తీసుకోవడం లేదని ప్రజలు మండిపడ్డారు. అధికారుల నిర్లక్ష్యం కొట్టొచ్చినట్లు కనిపిస్తుందని ప్రజలు ఆవేదన చెందుతున్నారు. ఈ ప్రాంతంలో సీసీ కెమెరాలు ఎంతో కీలకమైనవని, ఈ మధ్యకాలంలోనే ఇదే ప్రాంతంలో డ్రగ్స్‌ను కూడా పట్టుకున్నారు. ఈ ప్రాంతంలో వాహనాల రద్దీతో పాటు మహిళలు, విద్యార్థులు అధికంగా ప్రయాణాలను కొనసాగిస్తుంటారు. ఇప్పటికైనా పోలీసు ఉన్నతాధికారులు స్పందించి సన్‌సిటీ ప్రాంతంలోని సీసీ టీవీలను మరమ్మతు చేయించి అందుబాటులోకి తీసుకురావాలని స్థానికులు కోరుతున్నారు.

## మృతురాలి కుటుంబానికి బిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడి ఆర్థిక సహాయం



మాడ్గుల, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 30): మాడ్గుల మండల కేంద్రంలో ఇటీవలే మృతిచెందిన నిరుపేద కుటుంబానికి చెందిన పులిజాల మైసమ్మ కుటుంబాన్ని బుధవారం మాడ్గుల మండల బిఆర్ఎస్ ఉపాధ్యక్షులు, విజయడైరీ మాజీ చైర్మన్ జెల్ల యాదయ్యగౌడ్ స్థానిక నాయకులతో కలిసి పరామర్శించారు. ఈసందర్భంగా వృద్ధురాలు మైసమ్మ మృతిపట్ల సానుభూతిని వ్యక్తం చేస్తూ ఆమె కుటుంబీకులకు జెల్ల యాదయ్యగౌడ్ 3వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. మృతురాలి కుటుంబీకులను పరామర్శించినవారిలో బిఆర్ఎస్ మండల ఆర్గనైజింగ్ కార్యదర్శి అన్నెపాక మహేష్, బిఆర్ఎస్ యువజన విభాగం మండల ప్రధాన కార్యదర్శి పబ్బు శ్రీనివాస్‌గౌడ్, స్థానిక నాయకులు చిక్కుడు జంగయ్య, అన్నెపాక యాదయ్య, అన్నెపాక వెంకటయ్య, మిద్దె జంగయ్య, పులికంటి మొగులయ్య తదితరులున్నారు.

# కాంగ్రెస్‌పై ప్రతిపక్షాల పోరాటం ఫలించింది



మణికొండ, మేజర్ న్యూస్(అక్టోబర్ 30)ః తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ చార్జిల పెంపు ప్రతిపాదన పెట్టడంతో వెంటనే మెల్కొని ప్రతి పక్షాలు ప్రజలవైపు పోరాటం చేయడంతో వెంటనే ప్రభుత్వం వెనక్కి త గ్గి చార్జీల పెంపులేదని చెప్పడంతో మణికొండ మున్సిపల్‌లోని స్థానికులు స్వచ్ఛందంగా బిఆర్ఎస్ పార్టీ ఏర్పాటు చేసిన సంబురాలలో పాల్గొని ఆనందం వ్యక్తం చేశారని మున్సిపల్ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట కుంబగళ్ల దన్‌రాజ్ అన్నారు. ఈ కార్యక్రమంలో మణికొండ మున్సిపల్ బిఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు రూపారెడ్డి, సినియర్ నాయకులు ముత్తంగి లక్ష్మయ్య, అందెలక్ష్మణ్‌రావు, గుట్టమీది నరేందర్, విఠల్, సంగం శ్రీకాంత్, ఉపేంద్రనాద్ రెడ్డి, మల్లేష్, సుమన్, కిర్తిలతగౌడ్, దిలిప్, యాలల కిరణ్, భాను చందర్, సయ్యద్ ఆరిఫ్, బొడ్డు శ్రీధర్, ఆర్. సంతోష్‌కుమార్, ఎస్.ప్రకాశ్, డి.మహేష్, మంజు, రఫిక్, అశ్వక్ ఆలి, ప్రవీణ్, కార్యకర్తలు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలలో తిష్టవేసిన సమస్యలు

దోమ, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 30): అధికారుల నిర్లక్ష్యంతో గ్రామాల్లో పాలన పూర్తిగా గాడి తప్పిపోయింది. పరిసరాల పరిశుభ్రత పట్ల ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశాలు ఉన్నా క్షేత్ర స్థాయిలో మాత్రం అవి తమకేమీ పట్టనట్లుగా అధికారులు వ్యవహరించడంతో ఇబ్బందులు తప్పడం లేవు. దోమ మండలపరిధిలోని కిష్టాపూర్ గ్రామ పంచాయతీలో సమస్యలు విలయ తాండవం చేస్తున్న అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదని పలువురు గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**రోడ్లపై పారుతున్న మురుగు నీరు**

మురుగు కాలువల నిర్వహణ లోపం కారణంగా గ్రామంలో చాలా వరకు మురుగు నీరు కాలువల్లో కాకుండా విధులో పారుతుండడంతో ఇబ్బందిగా మారిందని తద్వారా ఈగలు,దోమల బెడద ఎక్కువై రోగాల భారిన పడుతున్నామని పలువురు వాపోతున్నారు.

**మూతలు లేని మ్యాన్ హోల్స్...**

**పట్టించుకోని పంచాయతీ కార్యదర్శులు: ఎల్ నర్సిములు గౌడ్ (గ్రామ బీఆర్ఎస్ అధ్యక్షులు)**



పంచాయతీ కార్యదర్శులు నామమాత్రంగా విధులు నిర్వహిస్తున్నారు. వివిధ సమస్యలపై అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. గ్రామంలో సమస్యలున్నాయని చెబుతున్న పట్టించుకోవడం లేదు. పై అధికారులు స్పందించి చర్యలు తీసవవాలి.

గ్రామంలో మురుగు నీటి సమస్య పరిష్కారానికి ఏర్పాటు చేసిన డ్రైనేజీ వ్యవస్థలో భాగంగా మ్యాన్ హోల్స్ పై మూతలు లేకపోవడంతో ఇబ్బందిగా మారింది. మూతలు లేని కారణంగా ఇక్కడ పలువురు వాటిలో కూరుకుపోయి గాయాల పాలయ్యారని స్థానికులు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు.



తెరుచుకున్న మ్యాన్‌హోల్

**పట్ట పగలు వెలుగుతున్న వీధి లైట్లు**

అధికారుల నిర్లక్ష్యం కారణంగా గ్రామంలో వీధి లైట్లు రాత్రి పగలు తేడా లేకుండా వెలుగుతూనే ఉన్నాయి. అయితే వీటిని మాత్రం ఎవరు పట్టించుకోక పోవడంతో ప్రజా ధనం వృథాగా పోతుంది.

# సదర్ ఉత్సవాలకు రూ.10 వేలు విరాళం



విరాళం అందిస్తున్న ప్రభాకర్ గౌడ్.

కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (అక్టోబర్ 30):కుల్కచర్ల మండల పరిధిలోని సాల్విడ్ గ్రామ యాదవ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సదరు ఉత్సవ సమ్మేళనానికి గ్రామానికి చెందిన ప్రభాకర్ గౌడ్ రూ.10 వేలు విరాళం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గ్రామంలో జరిగే ఉత్సవాలకు తన వంతు సహాయ సహకారాలు ఉంటాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో సదర్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు మన్నే చిన్నయ్య, వెంకటయ్య, నర్సింలు, చిన్న నరసింహులు, యాదవ సంఘం సభ్యులు, సదరు ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# కుల గణన సమగ్ర సర్వే పగడ్బందీగా నిర్వహించాలి





దౌల్తాబాద్ మేజర్ న్యూస్ (అక్టోబర్ 30): కుల గణన సమగ్ర సర్వేపై మండలం లోనీ హై స్కూల్లో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. మండలం లోని ప్రతి కుటుంబానికి సంబంధించిన సామాజిక ఆర్థిక విద్యా ఉపాధి రాజకీయ కులాసేకరనాకై ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కుల గణన సమగ్ర సర్వే ఇంటింటి కుటుంబ సర్వే పకడ్బందీగా చేపట్టాలని ఎంపీడీవో శ్రీనివాస్ తెలిపారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే లక్ష్యాలు వీది విధానాలు కార్యాచరణ గురించి వివరిస్తూ విజయవంతనికి చేపట్టాల్సిన చర్యలపై మార్గ నిర్దేశం చేశారు. 86 మందిని ఏన్యూమానేటర్లకు పదిమంది సూపర్వైజర్స్ ను నియమించడం జరిగిందన్నారు. ఒక్కొక్క ఏన్యూమానేటర్ కు 150 కుటుంబాలు నియమించడం జరిగింది అన్నారు. ఏ ఒక్క కుటుంబం సైతం మినహాయించకుండా ప్రతి ఏన్యూమారేషన్ బ్లాక్ లో ఇంటింటి సర్వే జరిగేలా పకడ్బందీ చర్యలు తీసుకోవాలన్నారు. సర్వే కోసం ఏన్యూమానెటర్ల వచ్చే సమయానికి ప్రజలు రేషన్ కార్డ్ ఆధార్ కార్డు ధరణి పాస్ బుక్కులను వారికి చూపించాలన్నారు. ఈ కార్యక్రమం లో ఎంపీడీవో ఏపీఎం వెంకన్న అంగన్వాడి టీచర్లు ఆశ వర్కర్లు సీసీలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ అభివృద్ధికి ప్రభుత్వం కృషి

- యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జంగయ్య ముదిరాజ్
- పిరంపల్లి లో హైమాక్స్ లైట్లు ఏర్పాటు



పీరంపల్లిలో ఏర్పాటు చేసిన హైమాక్స్ లైట్లు.

కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (అక్టోబర్ 30):గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం చేస్తుందని యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జంగయ్య ముదిరాజ్ పేర్కొన్నారు. కుల్కచర్ల మండల పరిధిలోని పిరంపల్లి గ్రామంలో స్థానిక ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి నిధుల ద్వారా హైమాక్స్ లైట్లు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మారుమూల గ్రామాల అభివృద్ధి కోసం ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి ఎంతో కృషి చేస్తున్నారని చెప్పారు. అనంతరం గ్రామ ప్రజలు ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంకటయ్య, శ్రీనివాస్, ఆనంద్, చింతకాయల అనంతయ్య మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# అంకిత సంస్థ సేవలు ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తాయి

- పరిగి ఎంఈఓ గోపాల్



విద్యార్థులకు బ్యాగులు, మ్యాట్‌లు, చెప్పులు పంపిణీ చేస్తున్న ఎంఈఓ గోపాల్ సంస్థ జిల్లా కో ఆర్డినేటర్ ప్రకాష్ కుమార్

పరిగి మేజర్ న్యూస్ (అక్టోబర్ 30): ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు అంకిత సంస్థ సేవలు ఎంతో ఉపయోగకరమైనవని ఇట్టి సేవలు ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడానికి ఎంతో ఉపయోగపడతాయని పరిగి మండల విద్యాధికారి ఏం.గోపాల్ అన్నారు. బుధవారం పరిగి మండలంలోని ప్రాథమిక పాఠశాల చిట్యాలలోని ప్రాథమిక పాఠశాలలో అంకిత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థినీ, విద్యార్థులకు బ్యాగులు ,చెప్పులు , మ్యాట్స్ పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ గోపాల్ మాట్లాడుతూ...

స్వచ్ఛంద సంస్థల సేవలు విద్యార్థినీ విద్యార్థుల హృదయాలలో చిరస్థాయిగా ఉంటాయని తెలియజేస్తూ అంకిత స్వచ్ఛంద సంస్థ వారిని అభినందించారు. జిల్లా వ్యాప్తంగా తిరుగుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులను ద్రుష్టిలో ఉంచుకుని పంపిణీ చేయడం చాలా గొప్ప విషయమన్నారు. విద్యార్థులు కూడా ఇలాంటి సంస్థల సేవలను సద్వినియోగం చేసుకుంటూ బాగా చదువుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంకిత స్వచ్ఛంద సంస్థ జిల్లా కోఆర్డినేటర్ ప్రకాష్ కుమార్, జెడ్ పి హెచ్ ఎస్ చిట్యాల స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యా యులు ఫిలిప్స్, , చిట్యాల మాజీ సర్పంచ్ రజిత రాజ పుల్లారెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు అనురాధ లక్ష్మి, మంజుల మేడం, విద్యార్థినీ విద్యార్థుల తల్లిదం డ్రులు మరియు విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో చదవాలి

- మాజీ ఎంపిటిసి సంధ్య ఆనంద్
- సొంత ఖర్చులతో విద్యార్థులకు బూట్లు పంపిణీ



విద్యార్థులకు బూట్లు పంపిణీ చేస్తున్న నాయకులు.

కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (అక్టోబర్ 30):విద్యార్థులు ఉన్నత లక్ష్యాన్ని ఎంచుకుని క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఇప్పాయిపల్లి మాజీ ఎంపిటిసి గుండుమళ్ళ సంధ్య ఆనంద్ అన్నారు. బుధవారం కుల్కచర్ల మండల పరిధిలోని ఇప్పాయిపల్లి గ్రామ పంచాయతీలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు స్వంత డబ్బులతో బూట్లు,సాక్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాభివృద్ధికి, పాఠశాల అభివృద్ధికి ఎల్లప్పుడూ తనవంతు సహాయసహకారాలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు పాండు రంగయ్య, పాఠశాల చైర్మన్ సుధా రాములు, ఉపాధ్యాయులు సరిత, రుక్మిణి, శివశంకర్, శ్యాంసుందర్ చారి, యాదయ్య, మహమూద్ స్థానిక నాయకులు జి. ఆనంద్, శంకర్, నీల రాఘవేందర్, పసుల మల్లయ్య, రాములు, వాడల బాలచంద్రయ్య, వెన్నచేటి ఆంజనేయులు, విద్యార్థినులు విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాలను రైతులు వినియోగించుకోవాలి

- దళారులను నమ్మి మోసపోవద్దు
- కీసర వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ ప్రభాకర్ రెడ్డి
- కీసరలో ఖరీఫ్ వరిధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం




కీసర, మేజర్ న్యూస్ (అక్టోబర్ 30): ప్రభుత్వం రైతుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మండల రైతులు వినియోగించుకోవాలని కీసర వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ రామిడి ప్రభాకర్ రెడ్డి కోరారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కీసర ద్వారా మేడ్చల్ జిల్లా ఖరీఫ్ 2024 సీజను ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ... రైతుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని, పండించిన ప్రతీ గింజను కొనుగోలు చేస్తామన్నారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో మాత్రమే విక్రయించుకొని మద్దతు ధర పొందాలని సూచించారు. ఇట్టి కార్యక్రమంలో సహకార సంఘం చైర్మన్ రామిడి ప్రభాకర్ రెడ్డి, జిల్లా సహకార శాఖ అధికారి వెంకట్ రెడ్డి, జిల్లా సివిల్ సప్లై కో– అపరేటివ్ మేనేజర్ సుగుణ భాయ్, కీసర మండల వ్యవసాయ అధికారి మాధవిలత, సంఘ వైస్ చైర్మన్ పన్నాల బుచ్చిరెడ్డి, డైరెక్టర్లు మాదిరెడ్డి భూపాల్ రెడ్డి ,కందాడి పోచ్చిరెడ్డి,ఎం ధర్మనాయక్ ,సంఘ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.


# ప్రపంచంలో అతిపెద్ద పార్టీగా బిజెపి అవతరణ

- చేవెళ్ల పార్లమెంటు సభ్యుడు కొండ విశ్వేశ్వర్ రెడ్డి
- కుల్కచర్ల జోరుగా సభ్యత్వ నమోదు
- రాష్ట్ర వ్యాప్తంగా సభ్యత్వ నమోదులో చేవెళ్ల పార్లమెంటు రెండవ స్థానం



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ విశ్వేశ్వర్ రెడ్డి.

కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (అక్టోబర్ 30):ప్రపంచంలోనే భారతీయ జనతా పార్టీ అతిపెద్ద పార్టీగా అవతరించిందని చేవెళ్ల పార్లమెంటు సభ్యుడు కొండ విశ్వేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం కుల్కచర్ల మండల కేంద్రంలోని ప్రధాన చౌరస్తాలో మండల పార్టీ అధ్యక్షుడు సూర్యకాంత్ ఏర్పాటు చేసిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సభ్యత్వ నమోదులో ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా 60 లక్షల మంది సభ్యత్వ నమోదు చేసుకున్నట్లు చెప్పారు. చేవెళ్ల పార్లమెంటు స్థానం రాష్ట్రవ్యాప్తంగా సభ్యత్వ నమోదులో రెండవ స్థానం ఉందని పేర్కొన్నారు. సభ్యత్వ నమోదుకు బూత్ స్థాయి నుండి ప్రతి ఒక్కరు కృషి చేయాలని చెప్పారు. పరిగి నియోజక వర్గంలో సభ్యత్వ నమోదు 17వేలు చేశారని చెప్పారు. సభ్యత్వ నమోదు కార్యక్రమాలు ఆన్లైన్ ద్వారా ప్రధాని నరేంద్ర మోడీ కూడా పర్యవేక్షిస్తున్నారని చెప్పారు. దేశ అభివృద్ధి కోసం నరేంద్ర మోడీ ఎంతో కృషి చేస్తున్నారని రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం ఎన్నో నిధులు పంపిణీ చేసిందని చెప్పుకొచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కరణం ప్రహ్లాద్ రావు, మిట్ట పరమేశ్వర్ రెడ్డి, కిసాన్ మోర్చ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మారుతి కిరణ్ భూనేటి, జిల్లా నాయకులు గణపురం వెంకటయ్య గౌడ్, సౌమ్య రెడ్డి, గాదె మహిపాల్ ముదిరాజ్, గోవింద్ నాయక్, జానకిరామ్ చౌహన్, ఏదుల సంతోష్ గౌడ్, చంద్రలింగం, వెంకటేష్, హన్మంతు, తదితరులు పాల్గొన్నారు.


సభ్యత్వ నమోదు చేయిస్తున్న బిజెపి నాయకులు.

# మహిళలు, విద్యార్థినిలకు ఎవరైనా వేధిస్తే కఠిన చర్యలు

- విద్యార్థులకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటాం
- వికారాబాద్ టౌన్ సీఐ బి.భీమ్ కుమార్


మాట్లాడుతున్న సీఐ భీమ్ కుమార్.

వికారాబాద్,మేజర్న్యూస్(అక్టోబర్ 30):మహిళలు, విద్యార్థినిలకు ఎవరైనా వేధిస్తే కఠినమైన చర్యలు తీసుకుంటామని,అదే విధంగా విద్యార్థులకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటామని వికారాబాద్ టౌన్ సీఐ బి.భీమ్ కుమార్ తెలిపారు. వికారాబాద్ జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి ఆదేశాల మేరకు బుధవారం వికారాబాద్ పట్టణంలోని గౌతమి జూనియర్ కాలేజ్ లో విద్యార్థులకు వికారాబాద్ జిల్లా పోలీస్ కళాబృందం తో షీ టీమ్, డ్రగ్స్ వాడటం వలన కలిగే అనార్థాలు, సైబర్ నేరాలు మొదలగు విషయాల పట్ల అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి వికారాబాద్ టౌన్ సీఐ బి.భీమ్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన విద్యార్థులకు మాదకద్రవ్యాలు, డ్రగ్స్, గంజాయి, నిషేధం గురించి, రోడ్డు భద్రత మరియు డ్రంక్ అండ్ డ్రైవ్ ,బ్యాంకింగ్, ఆన్లైన్ మోసాల గురించి, మహిళలపై జరుగుతున్న నేరాల గురించి, అత్యవసరమైన సమయం లో 100 డయల్,షీ టీమ్ వినియోగం గురించి మొదలగు విషయాల పట్ల అవగాహన కల్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ.... పోలీస్ డిపార్ట్మెంట్ సమాజంలో శాంతి భద్రతలను కాపాడుకుంటూ, ప్రజా సేవలో ఎల్లపుడూ ముందు ఉంటుందన్నారు.ఎవరికైనా ఏమైనా ఇబ్బందులు ఉంటే వెంటనే పోలీస్ అధికారులకు నిర్మొహమాటంగా సంప్రదించాలని, ముఖ్యంగా మహిళలు, బాలికలు , విద్యార్థినిలు తమ పైన జరిగే నేరాలను , వేధింపుల గురించి వెంటనే పోలీస్ అధికారులకు సంప్రదించి సహాయం తీసుకోవాలని సూచించారు.ఎల్లప్పుడు వికారాబాద్ పోలీస్ అధికారులు వెన్నంటే ఉంటామని, స్కూల్స్ మరియు కాలేజ్ లకు వెళ్ళే బాలికలను రైల్వే స్టేషన్ లలో గాని , బస్ స్టేషన్ లలో గాని, చౌరస్తాలలో గాని, కాలేజ్, స్కూల్స్ దగ్గరలలో గాని, బస్సులు, ఆటోల దగ్గరలోగాని ఎవరైనా వేధిస్తే కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.మహిళలు, విద్యార్థినులు కూడా ఎవరైనా ఇబ్బంది పెడితే డైల్ 100 కు గాని షీ టీమ్ అధికారులకు గాని తెలియజేయాలని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో గౌతమి కాలేజ్ ప్రిన్సిపాల్, జిల్లా కళజాత బృందం అధికారులు, విద్యార్థిని,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



కరపత్రాన్ని విడుదల చేస్తున్న సీఐ భీమ్ కుమార్.

# విద్యార్థులకు క్రీడలతో ఆరోగ్యం : ఎమ్మెల్యే కాలె యాదయ్య



బహుమతులు అందజేస్తున్న ఎమ్మెల్యే

చేవెళ్ల, మేజర్న్యూస్ (అక్టోబర్ 30) :విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు కూడా ఎంతో ముఖ్యమని ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. చేవెళ్ల పట్టణంలోని ఎంజేపీటీ మియాపూర్ పాఠశాలలో బుధవారం మిస్సెల్స్ విక్టరీ వేడుకకు ఎమ్మెల్యే కాలె యాదయ్య ముఖ్యఅతిథిగా హాజరై జిల్లా స్థాయి అండర్-17 క్రీడ పోటీలో విజేతలుగా నిలిచిన ఎంజేపీటీ విద్యార్థులను అభినందించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నతులుగా ఎదగాలన్నారు. విద్యార్థులు క్రీడల్లో రాణిస్తే మంచి గుర్తింపు ఉంటుందన్నారు. విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు కూడా ఎంతో అవసరమని, ఆరోగ్యంగా ఉండాలంటే ప్రతిరోజు క్రీడాలకు కొంత సమయం కేటాయించాలని సూచించారు. క్రీడలు మానసికోల్లాసంతో పాటు శారీరక దారుఢ్యానికి దోహదపడుతాయన్నారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్ నర్సింహ, చేవెళ్ల సహకార సంఘం చైర్మెన్ దేవర వెంకట్రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మెన్ పెంటయ్యగౌడ్, వైస్ చైర్మెన్ బ్యాగరి రాములు, మండల పార్టీ అధ్యక్షులు వీరేందర్రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు ఆగిరెడ్డి, మాజీ ఎంపీటీసీ గుండాల రాములు, డైరెక్టర్ మల్లేష్, మాజీ ఉపసర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్, సీనియర్ నాయకులు కృష్ణారెడ్డి తదితరులు ఉన్నారు.




## ప్రజలందరికీ దీపావళి పర్వదిన శుభాకాంక్షలు

- మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్(అక్టోబర్ 30): దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రజలందరికీ మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. టపాసుల వెలుగులతో, దీప కాంతుల జ్యోతులతో, సిరిసంపదల రాసులతో ఈ దీపావళి ప్రతి ఇంట సిరుల పంట కురిపించాలని కోరుకుంటున్నానన్నారు. కారు చీకట్లను దీపాల కాంతులు తరిమేసినట్లుగా ప్రజల కష్టాలను తరిమేయాలని మనస్పూర్తిగా ఆకాంక్షిస్తున్నానని తెలిపారు. ప్రధాని మోడీ గారి నాయకత్వంలో భారత ప్రజలు మరియు రాష్ట్ర ప్రజల చీకట్లను చెరిపేసే దీపావళి పండుగ ప్రజల జీవితాల్లో కొత్త వెలుగులు తేవాలని ఈటల ఆకాంక్షించారు.ఈ పండుగను ఆనందంగా, సురక్షితంగా జరుపుకోవాలని, టపాసులు కాల్చేటప్పుడు జాగ్రత్త వహించాలని ఆయన సూచించారు.

## బీఆర్ఎస్ హయంలోనే ప్రజలపై విద్యుత్ చార్జీల భారం


మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

కందుకూరు, మేజర్న్యూస్ ( అక్టోబర్ 30): బీఆర్ఎస్ ప్రభుత్వ హయంలో ప్రజలపై విద్యుత్ చార్జీల భారం పడిందని కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల కోఆర్డినేటర్ ఎండి.అఫ్జల్ బేగ్, మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు డిల్లీ శ్రీధర్ ముదిరాజ్, సీనియర్ నాయకులు కంబాలపల్లి విష్ణువర్ధన్రెడ్డిలు ఆరోపించారు. బుధవారం కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పత్రిక ప్రకటనలో తెలుపుతూ... గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం 20 వేల కోట్ల రూపాయల విద్యుత్ చార్జీలు భారం మోపి మేము బిల్లులు పెంచలేదనడం అర్ధ రహితమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చార్జీలు పెంచుతున్నారంటూ దొంగమాటలతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని అన్నారు. కేటీఆర్ చెప్పిన మాటలు పచ్చి అబ్బద్ధమని విద్యుత్ ఉన్నతాధికారులు తెలుపుతున్నారని పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో పలుమార్లు విద్యుత్ చార్జీలు పెంచి ప్రతి ఇంటి కరెంట్ బిల్లు రెట్టింపు అయ్యిందని,విద్యుత్ సంస్థలు లాభన ష్టాలను వెల్లడించకుండా తెలంగాణ డిస్కింలు వేల కోట్ల రూపాయలు అప్పుల్లో కూరుకుపోయినది నిజము కాదా అని ప్రశ్నించారు. రైతులకు ఉచిత కరెంట్ ఇచ్చామన్నా కేసీఆర్ అదే రైతు ఇంట్లో వేలకు వేలు కరెంట్ బిల్లు వసూలు చేశారని అన్నారు. విద్యుత్ రంగంలో కేసీఆర్ను మరిచిపోయే విధంగా సీఎం రేవంత్రెడ్డి పరిపాలన సాగుతుందని అందుకే ప్రభుత్వంపై లేనిపోని వ్యాఖ్యలు చేస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో బుక్క పాండురంగారెడ్డి, వరికుప్పల బాబు,కత్తుల వెంకటేష్, విజయ్, కోటగాని అశోక్, బోడ్డోని సుధాకర్, బానాల లక్ష్మణ్, కృష్ణా, బాల్రామ్, గాదే కుమార్, కత్తుల శ్రీశైలం, రాఘవేందర్రెడ్డి, కుమార్లు పాల్గొన్నారు.

## ఘోర రోడ్డు ప్రమాదం....

- ఎదురుగా వస్తున్న ఆటోను ఢీ కొట్టిన బైక్
- ప్రమాదంలో ఇద్దరూ మృతి



బషీరాబాద్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 30):బషీరాబాద్ మండలం పరిధిలోని కాసిం పూర్ సమీపంలో బుదవారం రాత్రి ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఎదురుగా వస్తున్న ఆటోను బైక్ ఢీ కొట్టింది.ఈ ప్రమాదంలో ఇద్దరూ మృతి చెందినట్లు సమాచారం. ప్రమాదాం పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# పశుసంవర్ధక శాఖ అధికారుల సర్వీస్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడిగా డా.నోహ



నూతనంగా ఎన్నికైన పశుసంవర్ధక శాఖ అధికారుల సర్వీస్ అసోసియేషన్ సభ్యులు

కొడంగల్, మేజర్ న్యూస్ (అక్టోబరు 30): తెలంగాణ రాష్ట్ర పశు సంవర్ధక శాఖ అధికారుల సర్వీస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఎన్నికలో కొడంగల్ పశువైద్యాధికారి డాక్టర్ నోహ ఉపాధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన బుధవారం విలేకరులతో మాట్లాడుతూ హైదరాబాద్‌లోని వెట్‌హోంలో జరిగిన ఎన్నికల్లో మొత్తం 290 మంది అధికారులు పాల్గొన్నట్లు తెలిపారు. అసోసియేషన్ తనను ఉపాధ్యక్షుడిగా ఎన్నుకోవడంతో ధన్యవాదాలు తెలిపారు. పాడి పంట, మేలు రకం జాతి పశువుల ఉత్పత్తికి కృత్రిమ గర్భధారణ, గడ్డి కొరత నివారణకు సబ్సీడిపై విత్తనాల సరఫరా, జీవాలు, పశువులకు వ్యాధి నివారణ టీకాలు లాంటి ఎన్నో కార్యక్రమాలను పశువైద్య సిబ్బంది విజయవంతం చేస్తున్నట్లు తెలిపారు. పశువులు, జీవాల్లో వచ్చే సీజనల్ వ్యాధులను ముందస్తుగా గుర్తించి టీకాలు వేయడంతో పశువుల్లో రోగనిరోధక శక్తి పెరిగి పాడి రైతులతో పాటు గొర్రెల పెంపకందారులు ఆర్థికంగా అభివృద్ధి చెందుతున్నట్లు తెలిపారు. ఎన్నో ఏళ్లుగా పశువైద్యులు ఒకే స్థాయి ఉద్యోగాలు నిర్వహిస్తున్నారని, మూడంచెల వ్యవస్థ అమలుతో వివిధ విభాగాల్లో పదోన్నతులతో పాటు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ మరింతగా బలపడి రైతులకు మరిన్ని సేవలు అందించేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఈ విషయంపై ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలా నూతన అసోసియేషన్ కృషి చేస్తుందని తెలిపారు.

### బాణాసంచా దుకాణ నిర్వాహకులు
# నిబంధనలను పాటించాలి

● పరిగి ఎస్ఐ సంతోష్ కుమార్



పరిగి మేజర్ న్యూస్ (అక్టోబర్ 30)ః బాణాసంచా దుకాణ నిర్వాహకులు వినియోగదారులు కచ్చితంగా నిబంధనలను పాటించాలని పరిగి ఎస్ఐ సంతోష్ కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. బాణసంచా నిర్వాహకులు ప్రతి దుకాణం వద్ద ఇసుక, నీరు అగ్నిమాపక పరికరాలు అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. దుకాణాల మధ్య దూరాన్ని అనుమతుల ప్రకారం ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఫైర్ అనుమతులు తీసుకోవాలని నిబంధనను అధిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని అన్నారు. దీపావళి సందర్భంగా పేకాట ఆడకూడదని, పేకాట ఆడుతూ పట్టుబడితే అట్టి వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. టపాసులు పేల్చే సమయంలో పట్టణ, మండల ప్రజలు పలు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.


# గర్భిణీ స్త్రీలకు బ్యాచ్ వారీగా అపాయింట్‌మెంట్లు ఇవ్వాలి

● కుషాయిగూడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని అకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా వైద్య అధికారి డా.టి. రఘునాథ్ స్వామి



రికార్డులను తనిఖీ చేస్తున్నడిఎం అండ్ ఎచ్ఓ

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్, ( అక్టోబర్ 30 ):గర్భిణీ లకు బ్యాచ్ వారీగా అపాయింట్‌మెంట్లు ఇవ్వాలని మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డా.టి. రఘునాథ స్వామి పేర్కొన్నారు. బుధవారం మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.టి. రఘునాథ స్వామి జిల్లాలోని కుషాయిగూడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని అకస్మికంగా సందర్శించారు. ఈ సందర్శనలో డా. రఘునాథ స్వామి రికార్డులను పరిశీలించి, తెలంగాణ డయాగ్నస్టిక్ మినీ హబ్‌లో ఎక్సరే, ఈసీజీ యు ఎస్ జి (అల్ట్రాసౌండ్) సేవలను సమీక్షించారు. యు ఎస్ జి స్కానింగ్ కోసం, ముఖ్యంగా గర్భిణీ ల కోసం (ఏ ఎన్ సి), అధిక సంఖ్యలో రాకపోకలను దృష్టిలో ఉంచుకుని, డా.రఘు నాథ స్వామి మినీ హబ్ మేనేజర్ కి బ్యాచ్ వారీగా అపాయింట్‌మెంట్లు ఇవ్వాలని సూచించారు. ఈ విధానం టీడీ మినీ హబ్‌లో రద్దీ తగ్గించి, రోగులకు మరింత సులభంగా, సమర్థవంతంగా సేవలను అందించడానికి తోడ్పడుతుందని తెలిపారు . ప్రజలకు ఆరోగ్యానికి మెరుగైన సేవలు అందించడంలో ఆరోగ్యశాఖ కట్టుబడి ఉన్నదని డా. రఘునాథ్ స్వామి పునరుద్ఘాటించారు.



వైద్య సిబ్బందితో మాట్లాడుతున్న డిఎం అండ్ ఎచ్ఓ

# మాజీ సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

● వికారాబాద్‌లో సంబరాలు చేసుకున్న బీఆర్ఎస్ నాయకులు



వికారాబాద్, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 30)ః ప్రజలపై రూ. 18,500 కోట్ల విద్యుత్ చార్జీల భారం పడకుండా బిఆర్ఎస్ పార్టీ తరపున పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా వ్యతిరేకించి అదనపు విద్యుత్ ఛార్జిల పెంపు ప్రతిపాదనలను ఈఆర్సీ ఆమోదించకుండా కృషి చేసినందుకు బుధవారం మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ నివాసంలో కేసీఆర్ చిత్ర పఠానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా కేసీఆర్, కేటీఆర్‌కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, కౌన్సిలర్ ఆనంత్ రెడ్డి, గోపాల్, మాజీ మార్కెట్ చైర్మన్ విజయ్, మండల పార్టీ అధ్యక్షులు కమల్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి పార్టీ తన పాత రికార్డులను తానే తిరిగి రాస్తూ ఉంది


● బీజేపీ మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్



కీసర, మేజర్ న్యూస్ (అక్టోబర్ 30)ః బిజెపి పార్టీ తన పాత రికార్డులను తానే తిరిగి రాస్తూ ప్రపంచంలోనే అతి పెద్ద పార్టీగా గుర్తింపు పొందిందని ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ పేర్కొన్నారు. నాగారం మున్సిపల్ పరిధిలో బిజెపి జిల్లా రూరల్ అధ్యక్షులు పట్లోళ్ల విక్రమ్ రెడ్డి ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు పరిశీలన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ మాట్లాడుతూ.... బిజెపి పార్టీ తన పాత రికార్డులను తానే తిరిగి రాస్తూ ప్రపంచంలోనే అతి పెద్ద పార్టీగా గుర్తింపు పొందిందని,స్వచ్ఛందంగా కార్యకర్తలు నమోదు చేసుకోవడం అందులో క్రియాశీలక సభ్యత్వం పొందిన నాయకులు కూడా భారతీయ జనతా పార్టీ లోనే ప్రపంచ వ్యాప్తంగా ఎక్కువమంది సభ్యులు కలిగి ఉన్నారన్నారు. తెలంగాణలో చూసినట్లయితే మొదటి స్థానంలో మేడ్చల్ జిల్లా ఉంది అందులో నాగారం మున్సిపాలిటీ ముందంజలో ఉందని తెలియజేయడం జరిగింది.

**అన్ని మున్సిపాలిటీలలో నాగారం ముందంజ**

నాగారం మున్సిపల్ చైర్మన్ చంద్రారెడ్డి మాట్లాడుతూ...ఇతర మున్సిపాలిటీల కంటే మొదటి స్థానంలో సభ్యత్వ నమోదు చేసేందుకు కార్యకర్తలతో కలిసి ముందంజలో ఉంటామని తెలిపారు.కార్యక్రమంలో జిల్లా పర్యవేక్షకులు అశోక్, మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జ్ మాజీ ఎంపిపి ఏనుగు సుదర్శన్ రెడ్డి, మేడ్చల్ కన్వీనర్ అమర్ మోహన్ రెడ్డి, బుద్ధి శ్రీనివాస్, జిల్లా సీనియర్ నాయకులు, వివిధ మండలాల అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.



# మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం



దోమ, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 30)ః దోమ మండల పరిధిలోని గుండాల్ గ్రామం తాండలో చందర్ కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ నిన్న స్వర్గస్తులయ్యారు వారి కుటుంబం గురించి తెలుసుకొని పెద్దలు పట్లోళ్ల ప్రభాకర్ రెడ్డి వారి కుటుంబానికి పరామర్శించి ధైర్యం చెప్పి 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రభాకర్ రెడ్డి, దోమ దస్తయ్య, మల్లారెడ్డి, మాజీ ఎంపిటిసి బాలప్ప, మాల శ్రీను, మాణిక్ రెడ్డి,దోమ శ్రీను, మాజీ సర్పంచ్ నార్య చందర్,మల్లేష్, సంతోష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

● మున్సిపల్ కమిషనర్ ఎస్. భాస్కర్ రెడ్డి

కీసర, మేజర్ న్యూస్ (అక్టోబర్ 30)ః సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని మున్సిపల్ కమిషనర్ ఎస్. భాస్కర్ రెడ్డి పేర్కొన్నారు. నాగారం పురపాలక సంఘ పరిధిలోని స్టార్ ఫంక్షన్ హాల్ నందు తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే(సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే) గురించి 'ఎన్యుమరేటర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ ఎస్. భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ... సర్వేలో భాగంగా కుటుంబ సభ్యులను నుండి తీసుకునే వివరాల జాగ్రత్తగా రాసుకొని ప్రతి ఇంటింటికి సర్వే చేయాలని తెలియజేశారు. మున్సిపల్ మేనేజర్ కే.చంద్రశేఖర్, డిప్యూటీ ఇంజనీర్ సుదర్శన రఘు, ఎన్యుమరేటర్లు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కమీషనర్ భాస్కర్ రెడ్డి..

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును పంపిణీ అందజేత



దోమ, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 30)ః దోమ మండల పరిధిలో ని శివారెడ్డి పల్లి గ్రామానికి చెందిన ఈడిగి వెంకటయ్య కి పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి మంజూరు చేయించిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును పంపిణీ చేశారు. ఈ చెక్కును పరిగి యువజన నాయకులు నవాజ్ దోమ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి చేతుల మీదుగా చెక్కును పంపిణీ చేశారు.

## అయోధ్యలో 'దీపావళి' అందుకే.. : జీడి బాలచందర్ గౌడ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: 14 ఏళ్ళ అరణ్య వాసం తర్వాత లంకలో రావణుని సంహరించి, శ్రీరాముడు సీతాసమేతంగా అయోధ్యకు తిరిగి వచ్చినప్పుడు ప్రజలు ఆనందంతో పండుగ జరుపుకున్నారని అదే 'దీపావళి' పర్వదినమని బీజేపీ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఉప కోశాధికారి జీడి బాలచందర్ గౌడ్ అన్నారు. బుధవారం ఆయన ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని వెంకటేశ్వర నగర్ కాలనీలో గల పద్మావతి ఫంక్షన్ హాల్ లో ఆయన మాట్లాడుతూ...అయోధ్యను దర్శించుకోవడం తనకు మధురానుభూతిని నింపిందన్నారు.హిందువులు అందరి చిరకాల వాంఛ అయోధ్యలో శ్రీరాముడు విగ్రహం ప్రతిష్టాపన జరుపుకోవడమని, ప్రధానమంత్రి నరేంద్రమోదీ నాయకత్వంలో గత ఏడాది అంగరంగవైభవంగా ఈ కార్యక్రమంనిర్వహించుకోవడం భారతీయులు అందరికీ గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమాన్ని తిలకించడానికి తాను వెళ్ళి, స్వామి వారిని దర్శించుకోవడం తనకెంతో సంతోషాన్ని నింపిందన్నారు.దీపావళి పురస్కరించుకుని ఆయన జిల్లా ప్రజలకు, బీజేపీ నాయకులు, కార్యకర్తలకు దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. సిరులతల్లి శ్రీలక్ష్మీదేవి కృపాకటాక్షాలు ప్రజలు అందరికి లభించాలని అందరి జీవితంలో సంతోషం వెల్లివిరియాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

## ఆల్వాల్ లో పలు బానా సంచా దుకాణాలను తనిఖీ చేసిన అధికారులు



ఆల్వాల్, మేజర్ న్యూస్ : జనవాస సమూ దాయాల్లో బాణ సంచా దుకానాలను నడుపారాదనీ చిన్న చిన్న గల్లీల్లో , పార్కుల్లో మైదాన ప్రాంతాల్లో, దుకాణాలను నడుపాలని, ఎక్కడైనా నిబంధనలకు వ్యతిరేకంగా దుకానాలను నిర్వహిస్తే కఠిన చర్యలు చేపట్టాలని, అనుకోని సంఘటన జరిగితే ఆ ఏరియా అధికారిదే భాధ్యత అని హైదరాబాద్ నగర ఇంచార్జ్ మంత్రి పొన్నం హెచ్చరికలు జారిచేసిన నేపధ్యం లో ఆల్వాల్ లో ఏర్పాటు చేసిన బానాసంచా దుకానాలను ఆల్వాల్ జి. హెచ్. ఎమ్. సి., ఉప -కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి ఫైర్ అధికారి వెంకన్న తో కలసి తనిఖీలూ నిర్వహించసారు. బుధవారం నిర్వహించిన ఈ తనిఖీల్లో దుకాణల నిర్వాహకులకు పలు సూచనలను ఈ చేశారు. అనుకోకుండా మంటలు చెలరేగితే వెంటనే ఆర్పెందుకు ఆక్సిజెన్ సిలిండర్ ను ఏర్పాటు చేసుకోవాలని, పోలీస్ శాఖ వారి అనుమతి తప్పని సరిగా తీసుకోవాలి వివరించారు. వారి వెంట మున్సిపల్ సిబ్బంది, శానిటేషన్ పర్యవేక్షకులు ప్రభాకర్ పాల్గొన్నారు.



కాప్రా,మేజర్ న్యూస్..కాప్రా డివిజన్ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు రేగళ్ల సతీష్ రెడ్డి చిన్న కుమారుడు రేగళ్ల కరణ్ తేజరెడ్డి జన్మదిన వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా స్థానికంగా ఉన్న అదర్శ వృద్ద అనాధాశ్రమంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించి వారి ఆశీస్సులను పొందారు.అనంతరం రేగళ్ల సతీష్ రెడ్డి మాట్లాడుతూ పిల్లలకు చిన్నతనం నుండే సేవా బావాన్ని అలవర్చుకునేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలన్నారు. ఈ కార్యక్రమంలో అనాధాశ్రమ నిర్వహాకులు బాల్ రెడ్డి,మన స్నేహం కావేరి తదితరులు పాల్గోన్నారు.

## ఆల్వాల్ తోట గోపాల్ రెడ్డి నివాసంలో బొమ్మల కొలువు



ఆల్వాల్, మేజర్ న్యూస్. ఆల్వాల్ లోని తోట గోపాల్ రెడ్డి, సుజాత దంపతుల ఆధ్వర్యంలో వారి నివాసం లో బుధవారం బొమ్మలకొలువు నిర్వహించారు. దీపావళి 5 రోజుల పండుగను పురస్కరించుకొని రెండవరోజు నరక చతుర్థశి బుధవారం రోజున బొమ్మల కొలువును ఏర్పాటు చెయ్యడం జరిగిందని, ప్రతి దీపావళి పండుగకి బొమ్మల కొలువు ఏర్పాటు చేస్తామని, సాంప్రదాయ పద్దతిలో గౌరీ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తామని తోట గోపాల్ రెడ్డి తెకిపారు. బుధవారం ఆనవాయితీగా నిర్వహిస్తున్న బొమ్మల కొలువు చూపారులను అలరిస్తుంది.

## ఆల్వాల్, లక్ష్మీగణపతి ఆలయం లో పూర్తైన కార్తీక మాస ఉత్సవాల ఏర్పాట్లు



ఆల్వాల్, మేజర్ న్యూస్ : మరకత శ్రీ లక్ష్మీ గణపతి దేవస్థానం కా నా జిగూడలో కార్తీక మాస ఉత్సవాలకు ఏర్పాట్లు పూర్తయ్యాయని డాక్టర్ మోత్కూరు సత్యనారాయణ శాస్త్రి తెలిపారు శుభ బుధవారం స్వామివారికి 32 ఔషధీకృత ద్రవ్యాలతో విశేష అభిషేకాలు నిర్వహించారు శనివారం నుండి ఒకటి 12 24 ఆదివారం వరకు కార్తీక మాస ఉత్సవాలు జరుగుతాయని ప్రతి సోమవారము శ్రీశ్రీశ్రీ ఆదిశంకరాచార్య అర్చిత గురు పరంపరాగత మహాసభ శివలింగానికి ఏకాదశ రుద్రాభిషేకం రుద్ర హెూమం మహా పూర్ణాహుతి గురువుగారు చే నిర్వహించబడుతుందని తెలిపారు ఈ పూజలో పాల్గొన్న వారికి నవగ్రహ దోషాల నివారణ విద్యా వివాహ కీర్తి ఆయురారోగ్య ఐశ్వర్య సౌభాగ్య మనశ్శాంతి కలుగుతుందని తెలియపరిచారు

## 'దీపావళి' ప్రతి ఒక్కరికి శుభప్రదం కావాలి

### మేకల మోహన్ యాదవ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : ఈ దీపావళి ప్రతి ఒక్కరికి శుభప్రదం కావాలని, అందరి జీవనంలో మరింత సంతోషం నింపాలని బీజేపీ సీనియర్ నేత మేకల మోహన్ యాదవ్ అకాంక్షించారు. బుధవారం ఆయన మౌలాలిలోని తన కార్యాలయంలో మాట్లాడు తూ...ఈ దీపావళితో ప్రజలందరి జీవితాల్లో కష్టాలు అనే కారు చీకట్లు పూర్తిగా తొలగి పోవాలన్నారు. కొత్త అవకాశాలతో ప్రతి ఒక్కరి జీవితంలోకి చిరు దివ్వెల వెలుగులను ఈ దీపావళి తీసుకుని రావాలని కోరుకుంటు న్నానని ఆయన తెలిపారు. ప్రజలందరూ అనునిత్యం సుఖ సంతోషాలతో గడపాలని ఆయన ఆకాంక్షించారు. చిన్నా, పెద్ద అనే తారతమ్యం లేకుండా ప్రతి ఒక్కరూ ఎంతో ఉత్సాహంగా నిర్వహించుకునే దీపావళి పండుగను ప్రమాదాలకు ఆస్కారం లేకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఇంటిల్లిపాది ఆనందంగా దీపావళి పండుగ జరుపుకోవాలని మౌలాలి డివిజన్ ప్రజలకు, బీజేపీ నాయకులు, కార్యకర్తలకు మేకల మోహన్ యాదవ్ శుభాకాంక్షలు అందచేశారు.



ఆల్వాల్ లో బుధవారం ఆల్వాల్ డివిజన్ కార్పొరేటర్ చింతల విజయ శాంతి శ్రీనివాస్ రెడ్డి వీధి దీపాల నిర్వహణ విభాగం అధికారులతో సమీక్ష నిర్వహించారు. తమ డివిజన్ లో వీధి దీపాసలు సరిగా వెలగడం లేదని, వెంకటేశ్వరా పార్కులో ఐ మాక్స్ దీపాలను ఏర్పాటు చేయాలని అవసరం వున్నా చోట కాలనీ వాసులతో సహకారం తీసుకోని సమస్యలను పరిష్కరించాలని ఆమె అధికారులను కోరారు. ఈ కాసర్యక్రమం లో డి. ఇ. రఘుపతి రెడ్డి, ప్రసాద్, రమేష్, శ్రీ కాంత్ స్థానిక నాయకులు మల్లేష్, గౌడ్, రమేష్, మహేష్ పాల్గొన్నారు.

## కడ్తాల్ తహసీల్దార్‌కు తాజా మాజీ జడ్పిటిసి సత్కారం



కడ్తాల్, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 30): కడ్తాల్ మండల తహసీల్దార్ ముంతాజ్‌ను బుధవాకం తాజా మాజీ జడ్పిటిసి సభ్యులు, జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ జర్పుల దశరథ్‌నాయక్ ఘనంగా సత్కరించారు. మండల కేంద్రంలో పూర్తయి ఇటీవలే ప్రారంభించబడ్డ నూతన తహసీల్దార్ కార్యాలయ భవనంలో స్థానిక నాయకులతో కలిసి ఆమెను కలిసి శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా మాజీ జడ్పిటిసి దశరథ్‌నాయక్ మాట్లాడుతూ కడ్తాల్ మండల కేంద్రానికి నూతన తాహసీల్దార్ కార్యాలయ ఏర్పాటుకొరకు తాను ఎంతగానో శ్రమించి అప్పటి మంత్రి సబితా ఇంద్రారెడ్డి, ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్‌ల సహకారంతో భవన నిర్మాణ పనులు చేపనట్లు తెలిపారు. కడ్తాల్ మండల ప్రజలందరికి అనువైన స్థలంలో నూతనంగా తహసీల్దార్ కార్యాలయంలో సేవలు అందుబాటులోకి రావడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. తహసీల్దార్‌ను సత్కరించినవారిలో బిఆర్ఎస్ నాయకులు లాల్‌కోట నర్సింహ్మగౌడ్, పాండు, భిక్య తదితరులున్నారు.

## కులగణన సర్వేను పకడ్బందిగా నిర్వహించాలి

★ మండల ప్రత్యేకాధికారి ఎమ్ సుజాత ★ ఎన్యూమరేటర్లకు శిక్షణా కార్యక్రమం




మంచాల, మేజర్ న్యూస్ (అక్టోబర్ 30) : కులగణన సర్వేను పకడ్బందిగా నిర్వహించాలని మండల ప్రత్యేకాధికారి ఎమ్ సుజాత సూచించారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఎంపీడీవో బాలశంకర్ అధ్యక్షతన ఎన్యూమరేటర్లకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ సర్వేలో ప్రజల సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి రాజకీయ,కుల వివరాలను సేకరించాలని సూచించారు. ప్రభుత్వం ఉన్నతమైన ఆలోచనతో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే చేపడుతుందని, సర్వే షెడ్యూల్ వివరాలు ప్రజలకు చేరేలా విస్తృతంగా ప్రచారం నిర్వహించాలన్నారు. సర్వే చేస్తున్న సమయంలో కుటుంబ సభ్యుల ఆధార్‌కార్డు, రేషన్ కార్డు, పట్టా పాసు పుస్తకాలు దగ్గర ఉంచుకునేలా ప్రచారం చేయాలని సూచించారు. ఎలాంటి పొరపాట్లు లేకుండా కులగణన నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఎంవివి ప్రసాద్, ఎంపివో ఉమారాణి, పంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడీలు, ఆశా వర్కర్‌లు టిఏలు, ఎఫ్ఏలు తదితరులు పాల్గొన్నారు.

## 'పేద పురోహితులకు ఆదరణ ఏది?'-గుంటూరు శ్రీనివాసశాస్త్రి



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : 'పేద పురోహితులకు ఆదరణ ఏది? -అని పురోహితుడు గుంటూరు శ్రీనివాసశాస్త్రి (చిక్కడపల్లి) ఆవేదన వ్యక్తం చేసారు. పండుగరోజూ పస్తులు తప్పడం లేదని అన్నారు.దసరా,దీపావళి పండుగలు ఘనం .కానీ ఆ పండుగల వేళ పురోహితులకు పనిదొరకడం లేదని పేర్కొన్నారు. పూజలకు ఎవ్వరూ తమను పిలవడం లేదన్నారు.పురోహితలు సంక్షేమాన్ని స్థానిక ప్రజా ప్రతినిధులు, కాలనీ కమిటీలు నిర్లక్ష్యం చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేసారు.పురోహిత సంఘాలు పేద పురోహితలకు పనికల్పిస్తామంటూ సంఘాలు పెట్టినా వాటివల్ల పురోహితులకు ప్రయోజనాలు ఆశించిన రీతిలో లేకపోవడమే గాక పనులు వాళ్ళుఅప్పగించినా సగం వారికి కమీషన్ ఇవ్వడానికే సరిపోతుందని అన్నారు.ఇతర కులస్థులు కూడా జీవనాధారం కోసం పౌరాహిత్యాన్ని చేపట్టడం జరుగుతుందని, వారు సైతం ఏజెంట్స్‌గా మారి పురోహితులకు పనికల్పించేందుకు ముందుకువచ్చినా వాటివల్ల పురోహితులకు లాభమేమి లేదన్నారు.ప్రభుత్వాలు ఈ దిశగా చర్చలు తీసుకోవాలని, పురోహిత సంఘాలు చిత్తశుద్ధితో పేదపురోహితులకు పనులు కల్పించాలని కోరారు. టెక్నాలజీ పెరగడంతో వాట్సాప్, యూట్యాబ్‌లు చూస్తూ ఎవరికి వారే పూజలునిర్వహించుకుంటున్నారని పేద బ్రాహ్మణులకు పనులు కల్పించేందుకు చేయూత నివ్వాలని గుంటూరు శ్రీనివాసశాస్త్రి కోరారు. చిక్కడపల్లి, సికింద్రాబాద్ ...తదితర ప్రాంతాల్లో అడ్డాలపై పనులకోసం అడ్డాకూలీల్లా పేద బ్రాహ్మణులు ఎదురుచూడటం బాధాకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేసారు.